www.quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY
తెలుగు దిన పత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 191 | మంగళవారం, ఏప్రిల్ 02 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.
తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే

## ఇరిగేషన్ రంగాన్ని సర్వనాశనం చేసిన

# కెసిఆర్

- అబద్ధాలతో మళ్లీ ప్రజల్లోకి వెళ్లిన కెసిఆర్
- కరువు వచ్చిందే బిఆర్ఎస్ పాలనలోనే అన్న ఉత్తమ్




**హైదరాబాద్,ఏప్రిల్1(క్విక్ టుడే ):** కెసిఆర్ హయాంలో ఇరిగేషన్ రంగం సర్వనాశనం అయ్యిందనిమాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఇరిగేషన్ రంగంలో కేసీఆర్ చేసిన దోపిడీ దేశంలో ఎవరూ చేయలేదన్నారు. జనగామ, సూర్యపేట జిల్లాలో కేసీఆర్ పర్యటించి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శస్తూ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి ఉత్తమ్ కౌంటర్ ఇచ్చారు. నిన్న కేసీఆర్ అన్ని అబద్ధాలే మాట్లాడారని మండిపడ్డారు. గాంధీ భవన్‌లో ఉత్తమ్ మీడియాతో మాట్లాడుతూ.. ఉమ్మడి ఏపీ కంటే కేసీఆర్ హయాంలో తెలంగాణకు ఎక్కువ ద్రోహం జరిగిందన్నారు. పోలీస్ శాఖను ఎక్కువ మిస్ యూజ్ చేసింది కేసీఆరే అని విమర్శించారు. పోలీసులు న్యూట్రల్‌గా ఉండాలని ఇప్పుడు కేసీఆర్ చెప్పడం హాస్యాస్పదమన్నారు. కరువు వచ్చింది బీఆర్ ఎస్ పాలనలోనే అని... దాన్ని సమర్థవంతంగా డీల్ చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ పేర్కొన్నారు.బీఆర్ఎస్ సర్కార్ హయాంలో రైతులకు పంట బీమా కల్పించలేదని.. .దేశంలో పంట బీమా కల్పించని ఏకైక సర్కార్ బీఆర్ఎస్ దేనని విమర్శించారు. వరదలు, కరువుతో పంట నష్టపోతే.. ఒకటి రెండు చోట్లకు వెళ్లి కేసీఆర్ డ్రామా చేశాడని.. ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని దుయ్యబట్టారు. మైక్ పనిచేయకుంటే కరెంట్ పోయిందంటూ కేసీఆర్ అబద్ధాలు మాట్లాడారని.. పవర్ విషయంలో బీఆర్ఎస్ చేసిందేమీ లేదన్నారు. 24 గంటల పవర్ పాలసీని కొనసాగిస్తున్నాం.. రాష్ట్రంలో పవర్ కట్స్ లేవని స్పష్టం చేశారు.కాళేశ్వరం గురించి మాట్లాడటానికి కేసీఆర్‌కు సిగ్గుండాలి. మిగతా 4లో...

## ఖరారు కానున్న 4 కాంగ్రెస్ ఎంపి సీట్లు

- ఢిల్లీ చేరుకున్న రేవంత్,భట్టి విక్రమార్క
- ఖమ్మంపై పలువురి నేతల పట్టు



**న్యూఢిల్లీ,ఏప్రిల్1(క్విక్ టుడే ) :** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించాల్సిన నాలుగు ఎంపి స్థానాలు కాకరేపుతున్న వేళ సిఎం రేవంత్, డిప్యూటి సిఎం భట్టి విక్రమార్కలు ఢిల్లీ చేరుకున్నారు. సీట్లపై కాంగ్రెస్ అధిష్టనం కసరత్తు చేయనుంది. ఇకపోతే ఖమ్మం సీటులో పోటీ ఎక్కువగా ఉంది. ఇక్కడ మాకు కావల్సిందంటే.. మాకు కావాల్సిందేనంటూ బడా నేతలు పట్టుబడుతున్నాయి. ఈ క్రమంలోనే సందట్లో సడేమియాలాగా కొత్త వ్యక్తులు రంగంలోకి దిగుతున్నారు. తెలంగాణలో మిగిలిన 4 స్థానాలపై కాంగ్రెస్ కసరత్తు నిర్వహిస్తోంది. కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటి సాయంత్రం భేటీ కానుంది. కరీంనగర్, వరంగల్, ఖమ్మం, హైదరాబాద్ స్థానాల్లో అభ్యర్థులను అధిష్టానం ఖరారు చేయనుంది. ఇప్పటికే మిగతా13 స్థానాలకు అభ్యర్థులను కాంగ్రెస్ నాయకత్వం ఖరారు చేసింది. ఖమ్మం సీటు కోసం ముగ్గురు మంత్రుల కుటుంబాలు పోటీ పడుతున్నాయి. పోటీ పడుతున్న వారిలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడు ప్రసాద్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుటుంబం నుంచి తుమ్మల యుగంధర్ ఉన్నారు. ఈ ముగ్గురిని కాదని కాంగ్రెస్ నేత వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ కొత్తగా తెరపైకి వచ్చారు. మంత్రుల కుటుంబాలను కాదని వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ కు టికెట్ ఇచ్చే అవకాశం ఉంది. వరంగల్ స్థానం కోసం జరుగుతున్న సుదీర్ఘ కసరత్తు నిర్వహించనుంది. డి. సాంబయ్య, డా. పరమేశ్వర్, సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్ సహా పలువురు నేతలు టికెట్ ఆశిస్తున్నారు. తాజాగా కడియం శ్రీహరి, ఆయన కుమార్తె కావ్య మిగతా 4లో...

## కవిత మధ్యంతర బెయిల్ పిటిషన్ విచారణ 4కు వాయిదా



**న్యూఢిల్లీ,ఏప్రిల్1(క్విక్ టుడే ):** దిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన భారాస ఎమ్మెల్సీ కవిత మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై విచారణ ఏప్రిల్ 4కు వాయిదా పడింది. తన కుమారుడి పరీక్షల దృష్ట్యా ఈ నెల 16 వరకు బెయిల్ మంజూరు చేయాలని మార్చి 26న ఆమె రౌస్ అవెన్యూ న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. కవిత పిటిషన్‌పై సమాధానం చెప్పాలని న్యాయస్థానం ఈడీకి నోటీసులు జారీ చేస్తూ.. విచారణను వాయిదా మిగతా 4లో...

## నిరుద్యోగులకు భారంగా టెట్ ఫీజులు

- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం



వివరాలు 4లో

## కెసిఆర్ దిగజారుడు రాజకీయాలు




- పదేళ్లు సిఎంగా చేసిన వ్యక్తి చేసే వ్యాఖ్యలేనా
- రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి ఎలా మాట్లాడుతారు
- అప్పలకుప్పగా మార్చి అభివృద్ధి అంటే నమ్మాలా
- యాదాద్రి పవర్ ప్లాంట్ అంగీకారం కాకున్నా నిర్మాణమా
- కెసిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ భట్టి విక్రమార్క

**న్యూఢిల్లీ,ఏప్రిల్1(క్విక్ టుడే ):** పదేళ్లు ముఖ్యమంత్రిగా చేసిన కెసిఆర్ అర్థంపర్థం లేకుండా దిగజారి మాట్లాడుతున్నారని సూర్యాపేటలో భారాస మిగతా 4లో...

## ముమ్మరంగా సాగుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసు

### రాధాకిషన్ రావు రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు

**హైదరాబాద్,ఏప్రిల్1(క్విక్ టుడే ) :** తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏ4 గా ఉన్న మాజీ టాస్కఫోర్స్ డీసీపీ రాధాకిషన్ రావు రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. అప్పటి ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్‌రావు ఆదేశాలతోనే భవ్య సిమెంట్ ఓనర్ ఆనంద్ ప్రసాద్ నుంచి రూ. 70 లక్షలు సీజ్ చేశామని రాధాకిషన్ రావు వెల్లడించారు. అటు దుబ్బాక ఎన్నికల సమయంలో రఘునందన్ రావు, ఆయన బంధువుల నుంచి రూ. కోటి సీజ్ చేశామని ఆయన తెలిపారు. ఇక మునుగోడు బై పోల్ సమయంలో కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి అనుచరుల వద్ద రూ. 3.50 కోట్లు సీజ్ చేసినట్లు రాధాకిషన్ రావు స్టేట్మెంట్ ఇచ్చారు. ప్రణీత్‌రావు సమాచారం ఇవ్వడంతోనే నగదు సీజ్ చేసినట్లు రాధాకిషన్ రావు వెల్లడించారు. ఈ మేరకు పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో అధికార పార్టీకి

# తగిన బుద్ధి చెప్పాలి

- బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించుకునే బాధ్యత కార్యకర్తలదే
- నిరుద్యోగులను రెచ్చగొట్టి కాంగ్రెస్ లాభం పొందింది
- రైతులకు రుణమాఫీ చేస్తానని కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది.
- కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చింది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 1.(క్విక్ టుడే ) :** పార్లమెంట్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పి, టిఆర్ఎస్ నల్లగొండ పార్లమెంటు అభ్యర్థి కంచర్ల కృష్ణ రెడ్డిని గెలిపించుకోవాలని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీ రామారావు కోరారు. నల్లగొండలో పార్లమెంట్ నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశనికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ , మాజీ మంత్రి కేటీ రామారావు హాజరై మాట్లాడారు. ఓటమిపై బాధ పడొద్దు అన్నారు. రాజకీయాల్లో గెలుపు ఓటమిలో సహజమన్నారు. ఓటమి ఛాలెంజ్గా తీసుకొని రెట్టింపు ఉత్సాహం తో పోరాటం చేద్దాం అని పిలుపునిచ్చారు. మిగతా 4లో...





## కేజ్రీవాల్‌కు 15 రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధింపు

- లిక్కర్ కేసులో తీహార్ జైలుకు తరలింపు

**న్యూఢిల్లీ,ఏప్రిల్1(క్విక్ టుడే ) :** మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో దిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కస్టడీని కోర్టు మరోసారి పొడిగించింది. ఈ కేసులో 15 రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధిస్తూ రౌజ్ అవెన్యూ కోర్టు సోమవారం ఉత్తర్వులిచ్చింది. దీంతో ఆయనను తిహార్ జైలుకు తరలించారు. ఈ కేసులో మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అనంతరం కోర్టులో హాజరుపర్చగా.. తొలుత ఏడు రోజులు, ఆ తర్వాత నాలుగు రోజుల పాటు ఈడీ కస్టడీకి న్యాయ స్థానం అప్పగించింది. సోమవారంతో ఆ కస్టడీ ముగియడంతో కేజ్రీని సోమవారం కోర్టు ఎదుట హాజరుపర్చారు. ఈ సందర్భంగా దర్యాప్తు సంస్థ తరఫున వాదనలు వినిపించిన అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు.. ఈడీ కస్టడీ పొడిగింపు కోరడం లేదని తెలిపారు. ఆయనను జ్యుడిషియల్ కస్టడీకి అప్పగించాలని కోరారు. విచారణకు ఆప్‌నేత సహకరించడం లేదు. ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం లేదు. దర్యాప్తును తప్పుదారి పట్టించే మిగతా 4లో...

# మాజీ జెడ్పిటిసిని పరామర్శించిన అల్లపల్లి-గుండాల కాంగ్రెస్ కమిటీ



**పినపాక, క్విక్ టుడే న్యూస్ :** 10 రోజుల నుండి విపరీతమైన జ్వరంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న బూర్గంపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, జడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీ ఆరోగ్యపరిస్థితులు, గురించి అల్లపల్లి,గుండాల మండలాల నుండి సోమవారం విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాయం రామనరసయ్య , కోడెం ముత్యమాచారి బట్ట విజయ గాంధీ ఇంటికి వెళ్లి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పూర్తిగా ఆరోగ్యం గా కోలు కునేంతవరకు ఇంట్లో నుండి బయటికి వెళ్లరాదని పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని కోరారు.సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొంబోయిన ముత్తయ్య తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆత్మహత్య యత్నానికి పాల్పడిన వ్యక్తిని కాపాడిన పోలీసులు

### బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ వీర, హెూంగార్డ్ కృష్ణను అభినందించిన స్థానికులు



**పినపాక, క్విక్ టుడే న్యూస్ :** మణుగూరు మండలంలోని కూనవరం గ్రామ పంచాయతీకి చెందిన చంద్రబాబు నగర్ గ్రామంలో సోమవారం గుగులోత్ రవి అనే యువకుడు తన ఇంట్లో ఉరిపోసుకొని చనిపోతున్నానని తనే స్వయంగా 100 నెంబర్ కు డయల్ చేయగా, పట్టణంలోని పూల మార్కెట్ సెంటర్ లో విధులు నిర్వహిస్తున్న బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ వీర, హెూంగార్డు కృష్ణ లు వెంటనే స్పందించి క్షణాల మీద చంద్రబాబు నగర్ ప్రాంతానికి వెళ్లి వెంటనే రవి ఇంట్లో కి వెళ్లి చూడగా చీర తో మెడకు ఉరి వేసుకుని వెళ్ళడుతున్న రవిని చూసి వెంటనే ఊరి నుండి తప్పించి ప్రాణాలు కాపాడారు. ఒక నిండు ప్రాణాన్ని కాపాడిన మణుగూరు బ్లూ కోర్టు కానిస్టేబుల్ వీరను, హెూంగార్డ్ కృష్ణ లను గ్రామ ప్రజలు, స్థానికులు అభినందనలతో ముంచెత్తారు. ఆత్మహత్యకు పాల్పడడానికి ప్రయత్నించిన గుగులోత్ రవి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# చెన్నూర్ గంజాయి విక్రయస్తున్న కేసు లో ముగ్గురు అరెస్ట్



**చెన్నూర్ , ఏప్రిల్ 1, క్విక్ టుడే న్యూస్ :** గంజాయి విక్రయిస్తున్న కేసు లో చెన్నూర్ మండలం లోని కిష్టంపేట గ్రామంకు చెందిన కిరాణా షాప్ నిర్వ హకుడు రాజు అతడి మిత్రులు ఇర్ఫాన్ బిలాల్ ను అరెస్ట్ చేసినట్లు పట్టణ సీఐ రవీందర్ తెలిపారు కిష్టంపేట కు చెందిన రాజు అతడి కిరాణా షాపులో గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం రాగ తనిఖీలు నిర్వహించినట్లు పేరుకొన్నారు అతడి వద్ద 500 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు సీఐ రవీందర్ మాట్లాడుతూ గంజాయి డ్రగ్స్ ఈ లాంటి చట్ట వెతిరేక కార్యకలాపాలు చేస్తే ఉరికునేది లేదు అని హెచ్చరించారు.

# లింగంపల్లిలో బోనాల ఉత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి



**చెన్నూర్ , ఏప్రిల్ 1, క్విక్ టుడే న్యూస్ :**
చెన్నూర్ నియోజకవర్గంలోనీ లింగంపల్లి గ్రామం లో జరుగుతున్న బోనాల ఉత్సవాలకు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు ఈ సందర్భంగా పోచమ్మ ఆలయంలో ప్రతేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత సంస్కృతి సాంప్రదాయాలకు బోనాల జాతర ప్రతీక అన్నారు ఉత్సవలను ప్రతి యేటా నిర్వహించడం అభినదానియం అని అన్నారు ఉత్సవ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమం లో పాలుగోన్నావారు జిల్లా మాజి జడ్పీ చైర్ పర్సన్ మూల రాజిరెడ్డి హిమంత్ రెడ్డి గ్రామ మాజీ సర్పంచ్ రమేష్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాలుగోన్నారు.

# రైతులపై కెసిఆర్ ది కపట ప్రేమ

### చెన్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జాడి రాజేందర్



**చెన్నూర్ , ఏప్రిల్ 1, క్విక్ టుడే న్యూస్ :** చెన్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జాడి రాజేందర్ మీడియాతో మాట్లాడుతూ కపట ప్రేమ చూపిస్తూ తమ పబం గడుపుకోవాలని చూస్తున్నారని బిఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ చేపట్టిన పంట పొలాల బాటపై ఘాటుగా స్పందిచారు గత పది సంవత్సరల కాలంలో రైతులను దోచుకున్నది బిఆర్ఎస్ నేతలే అని ఆయన విమర్శించారు మాజీ కెసిఆర్ పదేళ్ళ కాలంలో వ్యవసాయం నీ నిర్వీర్యం చేసారని విమర్శించారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో రైతులు ఆనందంగా ఉన్నారని తెలిపారు కెసిఆర్ స్థాపించుకున్న బిఆర్ఎస్ పార్టీ లోనే కరువు ఏర్పడింది అని ఏద్దేవా చేసారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలో ఇచ్చిన ప్రతి హామీలను పట్టిష్టంగా అమలు చేస్తున్నం అని తెలిపారు వచ్చే పార్లమెంట్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ సుమారు 14 స్థానాలును కైవసం చేసుకుంటుందినీ అన్నారు ప్రజలందరు కాంగ్రెస్ పార్టీ వెంటే ఉన్నారని ఈ పార్లమెంట్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజారిటీ తో గెలుస్తారని బిఆర్ఎస్ అడ్రస్ లేకుండా పోతుందినీ అన్నారు ఈ కార్యక్రమంలో సంపత్ భీరేష్ పాల్గొన్నారు.

# గుండాలలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**గుండాల, క్విక్ టుడే :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల గుండాల మండల కేంద్రం లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాసిల్దార్ జల కుమారి ప్రారంభించి మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకువచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందవచ్చునని అన్నారు దాన్యం లో మట్టి తాలు లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు తమ ధాన్యాన్ని విక్రయించు కోవాలని అన్నారు ధాన్యం కొనుగోలు సెంటర్లో రైతులు తమ ధాన్యాన్ని తీసుకువచ్చిన వెంటనే సింగిల్ విండో బ్యాంకు అధికారులు రైతు పేరు చేసుకుంటారని ధాన్యాన్ని పరిశీలించి తేమ శాతం లేకుండా తాలు లేకుండా రైతులు తమ ధాన్యాన్ని జల్లెడ పట్టి దాన్యం కొనుగోలు కేంద్రంలో విక్రయించుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సీఈఓ నాగయ్య హనుమంతు రైతులు పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి




**గుండాల, క్విక్ టుడే :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని గంగాపురం మరియు బురుజుబావి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారీ డాక్టర్ ప్రత్యూష మాట్లాడుతూ పశువులలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు సుమారుగా 300 పశువులకు టీకాలు ఇవ్వడం జరిగింది అని తెలిపారు ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు డాక్టర్ యాకూబ్ వీఏ ప్రవీణ్ గోపాలమిత్రలు గోవింద్ నరేశ్ ,శ్రీను కృష్ణ శేఖర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# జిల్లాలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటాం

### నల్లగొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన

**నల్లగొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్1. (క్విక్ టుడే) :** నల్లగొండ జిల్లాలో తాగునీటి ఎద్దడి లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కి వివరించారు.సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి అన్ని జిల్లాల కలెక్టర్లతో తాగునీరు , యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలఏర్పాటు, వేసవిలో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలపై హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా నల్గొండ జిల్లాకు సంబంధించిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని పట్టణ ప్రాంతాలతో పాటు, గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ఇదివరకే సమ్మర్ కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరిగిందని, ప్రజలు తాగునీటి ఇబ్బందికి గురికాకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని, నల్గొండ మున్సిపాలిటీపై ప్రత్యేక శ్రద్ధ వహించామని ,ఉదయ సముద్రం రిజర్వాయర్ కు ఇంకా తాగునీటి సరఫరా ఉన్నందున నల్గొండ పట్టణానికి సైతం తాగునీటికీ ఇబ్బంది లేదని ఆమె తెలిపారు. అలాగే జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఇదివరకే ప్రారంభించడం జరిగిందని, అవసరమైన అన్ని ప్రాంతాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామని, జిల్లా వ్యాప్తంగా 370 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తామని ఆమె ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి పూర్ణచందర్, రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, పంచాయతి రాజ్, గ్రామీణ అభివృద్ధి, ఆర్డబ్ల్యూఎస్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

PLOTS FOR SALE

JANAGAON TOWN
SRI SAI RAM VENTURE
జనగామ జిల్లా కేంద్రం.. నర్మెట్ట రోడ్
చదరపు గజం రూ.4500 -6500
99592 02369

PVR CONSTRUCTIONS
HOUSE FOR SALE

INDEPENDENT HOUSE
EAST - 167 SQ. YADS & WEST - 156 SQ. YADS
NEAR JODIMETLA X ROAD,
WARANGAL HIGHWAY, HYDERABAD
9885119830
7013672656
8106654775

PLOTS FOR SALE
JANAGAON TOWN
HANUMAKONDA ROAD
78930 45646
96769 74480

జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

# మల్కాజిగిరిలో ఈటల రాజేందర్ ను ఓడిస్తాం

## -ఈటల దళిత బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు తిప్పారపు సంపత్

**ఉప్పల్, క్విక్ టుడే :**
ఉప్పల్ ప్రెస్ క్లబ్ విలేకరుల సమావేశంలో ఈటల రాజేందర్ దళిత బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు తిప్పారపు సంపత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి, హుజురాబాద్ మాజీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ గుండాలు దాడి చేసిన వైనం నెలకొంది. ఈ మేరకు సంపత్ మాట్లాడుతూ.. మాజీ మంత్రి ఈటల ఒక మోసగాడని, ఆయన అరాచకాలు, భూ దందాలు, కబ్జాలు, అక్రమ కేసులు, హత్యలపై యాభై వేల కరపత్రాలు విడుదల చేసి, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గలలో ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ అరాచకాలపై గడపగడపకు వివరిస్తామని హెచ్చరించారు. హుజురాబాద్ నియోజకవర్గంలో మాలాంటి కుటుంబలను ఎంతో మందిని చంపించడం, కొట్టించడం, అక్రమ కేసులు, పీడీ యాక్టులు పెట్టించి జైల్లో పెట్టించడం జరిగిందని, హుజురాబాద్ నియోజకవర్గం వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో బాలరాజు హత్య రాజేందరే చేయించాడని గ్రామస్తులు చెప్పులు విసిరేసి ఆ హత్యకు నీవే కారణమని ప్రశ్నిస్తే 45 మందిపై మళ్ళీ అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిన నీచుడనీ పేర్కొన్నారు.



ఈటల అక్రమ ఆస్తులపై సిబిఐ విచారణ జరపాలని అడిగిన మమ్మల్ని అదే రోజు గత ఐదు సంవత్సరాల క్రితం 13.10.2018న నాపై అనేక కేసులు పెట్టి 12 కుటుంబలను 62 రోజులు జైలుకు పంపిన నీచుడని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈటెల దళిత బాధితుల సంఘం నాయకులు నమ్మిండ్ల రాజేశ్వర్, మేకల జానీ, చల్లూరి రాహుల్,మమత, రమ, వెన్నల, నవీన్, ప్రతాప్,రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణే లక్ష్యంగా స్పెషల్ డ్రైవ్ లు



**మార్చి నెలలో డ్రంకన్ డ్రైవ్‌లో 12 మందికి జైలు, జరిమానా**

**కౌన్సెలింగ్ ద్వారా మందు బాబులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన**

**మైనర్లు వాహనాలు నడిపి పట్టుబడితే కఠిన చర్యలు**

**నల్లగొండ జిల్లా ఎస్పీ చందనా దీప్తి**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 1. (క్విక్ టుడే ) :** మద్యం సేవించి వాహానాలు నడపడం వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న క్రమంలో జిల్లా వ్యాప్తంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తూ మద్యం సేవించి వాహానాలు నడిపే వారికి చాలానాలు విధించడంతో పాటు కోర్టులో హాజరు పరుస్తున్నట్లు జిల్లా ఎస్పీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి నెలలో జిల్లా వ్యాప్తంగా మద్యం సేవించి వాహానాలు నడుపుతూ 457 మంది పట్టుబడగా వీరిని కోర్టు లో హాజరుపరచగా 07 గురికి ఒక రోజు, 04 గురికి రెండు రోజులు, ఒక్కరికి మూడు రోజుల జైలు శిక్ష మరియు జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు తెలిపారు. మిగిలిన వ్యక్తులకు జరిమానా విధించారని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత, ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ప్రతి రోజు అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తామని తెలిపారు. మద్యం తాగి వాహానాలు నడిపితే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలలో పట్టుబడిన వారందరి రోడ్డు ప్రమాదాల పట్ల ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ లో వారి ప్యామిలీ అధ్వర్యంలో అవగాహన కల్పించడంతో పాటు మద్యం సేవించి వాహానాలు నడపడం వల్ల జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై %బాజణ జూతీశీయవ్షీశీతీ% ద్వారా కౌన్సిలింగ్ నిర్వహించి రోడ్డు ప్రమాదాలు తగ్గించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రతీ వాహన దారులు వాహానానికి సంబందించిన సరియైన పత్రాలు వెంట ఉంచుకోవాలని పేర్కొన్నారు.మైనర్లు వాహానాలు నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులకు చర్యలు తప్పవని అన్నారు. అలాగే బహిరంగ ప్రదేశాలలో,పబ్లిక్ ప్లేస్ లలో మద్యం తాగితే చర్యలు తప్పవు అని హెచ్చరించారు.రోడ్డు నియమాలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని కోరారు.



# చేనేత పవర్ లూమ్ కార్మికులను ఆదుకోవాలి

## ముఖ్యమంత్రికి చేనేత కార్మిక సంఘం బహిరంగ లేఖ

**నల్లగొండ జిల్లా ప్రతినిధి.ఏప్రిల్ 1. ( క్విక్ టుడే) :** రాష్ట్రంలో ప్రభుత్వాల నిర్లక్ష్యం చేనేత వ్యతిరేక విధానాల వలన వస్త్ర పరిశ్రమ సంక్షోభంలో కూరుకుపోయి చేనేత, పవర్ లూమ్ కార్మికులు ఉపాధి కోల్పోయి వీధిన పడుతున్నారని వారిని వెంటనే ఆదుకోవాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ అన్నారు. సోమవారం చేనేత పవర్లూమ్ కార్మికులను ఆదుకోవాలని దొడ్డి కొమరయ్య భవన్ లో తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి కి రాసిన బహిరంగ లేఖ విడుదల చేశారు. ఈ సందర్భంగా గంజి మురళీధర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం సిరిసిల్ల లోని చేనేత, పవర్ లూమ్ కార్మికులకు బతుకమ్మ చీరల బకాయి డబ్బులు రూ.270 కోట్ల, సబ్సిడీ బకాయి డబ్బులు రూ.18కోట్లు ఇవ్వాల్సి ఉంది. గత రెండు నెలలుగా పెండింగ్ బకాయిలు చెల్లించి పని కల్పించాలని యజమానులు పనులు బందు చేసి ఆందోళన నిర్వహిస్తున్నారని దీనితో కార్మికులకు పనులు లేక ఆకలి చావులు, ఆత్మహత్యలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సిరిసిల్లలో జరుగుతున్న చేనేత, పవర్ లూమ్ కార్మికుల పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం చేనేత పవర్ లూమ్ బోర్డులను ఎత్తివేసిందని ఆరోపించారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేనేత మిత్ర, త్రిఫ్ట్ పండు, చేనేత బీమా పథకాల లబ్ధిదారులకు రావలసిన ఏడు నెలల పెండింగ్ లో ఉన్న బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చేనేత సహకార సంఘాల దగ్గర, మాస్టర్ వీవర్స్ దగ్గర సుమారు 100 కోట్ల విలువ కలిగిన వస్త్రాలు కొనుగోలు లేక నిలువలు పేరకపోయాయని వాటిని వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేసి కార్మికులకు ఉపాధి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తక్షణమే ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని, కేంద్ర ప్రభుత్వం చేనేత వస్త్రాలపై వేసిన జీఎస్టీ ని తగ్గించడానికి ఒత్తిడి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కందగట్ల గణేష్, తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, తెలంగాణ చేనేత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు కర్నాటి శ్రీరంగం, ఏలే శ్రీనివాస్, జిల్లా నాయకులు రాపోలు వెంకన్న, గడ్డం దశరథ ,ఏలే వెంకటేశం, జిల్లా దేవదానం, వాలుగొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.



# యసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

**వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చూడాలి**

**ప్రజలు వడ దెబ్బకు గురి కాకుండా తగిన చర్యలు తీసుకోవాలి**

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ శాంతి కుమారి**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 1 (క్విక్ టుడే ) :** అన్ని ప్రాంతాలలో యసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.సోమవారం ఆమె హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం ,తాగునీరు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై వీడియో కాన్ఫెరెన్స్ నిర్వహించారు. యాసంగి ధాన్యం కొనుగోలుకు గాను అవసరమైన చోట ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని , అవసరమైతే వీటిని పెంచాలని సి ఎస్ తెలిపారు. ఒకవైపు ధాన్యం కొనుగోలు తో పాటు,మరో వైపు 2023-24 వానాకాలం సీఎంఆర్ లక్ష్యాన్ని సాధించాలని చెప్పారు. రిజర్వాయర్లు నిండుకోవడం, భూగర్భ జలాలు అడుగంటుతున్న నేపథ్యంలో పట్టణాలు, గ్రామాలు మారుమూల గిరిజన ప్రాంతాలలో ఎటువంటి తాగునీటి సమస్య రాకుండా చూడాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. తాగునీటి ఎద్దడిని ఎదుర్కొవడానికి సిద్ధంగా ఉండాలని ,తాగు నీటి సమస్య పరిష్కారం కోసం వేసవి కార్యాచరణ ప్రణాళిక తయారుచేసుకుని మండల స్థాయి గ్రామస్థాయి, వార్డు స్థాయిల్లో ప్రత్యేక అధికారులను నియమించి తాగునీటి సమస్య రాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని చేయాలని సూచించారు. తాగునీటి ఎద్దడి ప్రాంతాలను గుర్తించి వాటిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.మిషన్ భగీరథ నీటి తో పాటు, స్థానికంగా వనరులను ఉపయోగించుకొని తాగునీటి సమస్య రాకుండా చూడాలన్నారు. రాబోయే రెండు నెలలు ప్రత్యేకమైన ప్రణాళికతో ఎటువంటి తాగునీటి సమస్య రాకుండా చూడాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ దాసరి హరిచందనతో పాటు, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ టి. పూర్ణచందర్, డి ఆర్ డి ఏ పి డి నాగిరెడ్డి, డిపివో మురళి, డి ఎస్ ఓ వెంకటేశ్వర్లు,ఆర్డబ్ల్యూఎస్, విద్యాశాఖ,మెడికల్ అండ్ హెల్త్ అధికారులు తదితరులుపాల్గొన్నారు.

# రైతులను పరామర్శించిన కేటీఆర్

## నల్లగొండ జిల్లా ముషంపల్లిలో రైతులు గన్నెబోయిన మల్లయ్యను, బోర్ల రాంరెడ్డిలను కలిసిన మాజీ మంత్రి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 1.(క్విక్ టుడే ) :**
ముసం పెల్లికి చెందిన రామ్ రెడ్డి పేరు బోర్ల రాంరెడ్డి గా మారిందని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తమ పంటలు అన్ని ఎండిపోయి అప్పుల పాలయ్యామని, కేసీఆర్ ఉన్నన్ని రోజులు రైతులు బాగున్నారని , మళ్ళీ కేసీఆర్ గా సీఎం కావాలన్న మల్లయ్య వీడియో చూసి చలించిపోయిన కేటీఆర్. నల్లగొండ వచ్చినప్పుడు తప్పకుండా కలుస్తా అని ట్విట్టర్ లో కేటీఆర్ పెట్టారు. ఇచ్చిన మాట నిలుపుకుంటు సోమవారం ముషంపల్లి గ్రామంలో రైతు మల్లయ్య ను కేటీఆర్ కలిశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ ఆనాటి తెలంగాణ రైతుల దుస్థితికి, అవస్థలకి చిహ్నంగా నిలిచిన బోర్ల రామిరెడ్డిని, ఆయన దీన పరిస్థితిని కేసీఆర్ వందల సార్లు చెప్పారు అన్నారు.గండేపోయిన మల్లయ్య యాదవ్, బోర్ల రామిరెడ్డి గ పరిస్థితులు తెలుసుకున్న తర్వాత మనసున్న ప్రతి ఒక్కరికి బాధ కలుగుతుంది అన్నారు. అందుకే మల్లన్నను ప్రత్యేకంగా కలిసేందుకు ముషంపల్లికి రావడం జరిగింది అన్నారు. రామ్ రెడ్డి ని కలిసినా, మల్లన్నను కలిసినా, కొంతమంది మహిళలను కలిసినా, గత పది సంవత్సరాలలో ఏ రోజు తాగునీటికి, సాగునీటికి కొరత రాలేదని చెప్పిరు అని అన్నారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు, అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు అని ప్రతి ఒక్కరు చెబుతున్నారు అన్నారు. ఒకవైపు కాళేశ్వరం ప్రాజెక్టును విఫల ప్రాజెక్టుగా చూపించాలని... రిజర్వాయర్లలో నీళ్ళు నింపకుండా ఈ ప్రభుత్వం నాటకాలు ఆడింది అన్నారు. కానీ కేసీఆర్ పర్యటన భయంతో నంది పంప్ హౌస్లో ఎల్లంపల్లి నుంచి నీళ్లు ఎత్తిపోసి కరీంనగర్ కి నీళ్ల వదిలినారు అన్నారు. రుణమాఫీ చేయనందుకు రాష్ట్ర రైతాంగానికి క్షమాపణ చెప్పాలని కోరారు. రాష్ట్ర రైతాంగం పక్షాన మా పార్టీ కొట్లాడుతుంది అన్నారు.



వెంటనే క్వింటాల్ కి 500 రూపాయల బోనస్ ని అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచైన ఇచ్చిన హామీలను నెరవేర్చేలా ఒత్తిడి తీసుకువస్తాం అన్నారు. ఉత్తంకుమార్ రెడ్డి ఎంత బుఖాయించిన వాస్తవాలు వాస్తవాలే గాని అబద్ధాలు కావు అన్నారు. రైతులను పరామర్శించిన వారిలో మాజీ మంత్రి గుంతకల్ జగదీశ్వర్ రెడ్డి, టిఆర్ఎస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు నాయకులు పాల్గొన్నారు.

# బాధితులకు అండగా ఉంటూ చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

## నల్లగొండ జిల్లా ఎస్పీ చందన దీప్తి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మార్చి 1.(క్విక్ టుడే ) :** ప్రజా సమస్యల పరిష్కారానికి బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే స్పందిస్తూ చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ చందనా దీప్తి అన్నారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వివిధ సమస్యల పై వచ్చిన దాదాపు 25 మంది అర్జీదారులతో నేరుగా మాట్లా డి సమస్యల తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు . ఈ సందర్భంగా ఎస్పీ చంద నా దీప్తి మాట్లాడుతూ పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బాధితులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని భరోసా కల్పించారు. అలాగే చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తూ, శాంతిభద్రతల పరిస్థితులకు భంగం కలిగించేవారి పట్ల, మహిళలకూ వ్యతిరేకంగా జరిగే నేరాల పట్ల కఠినంగా వ్యవహరించాలని ఎస్పీచందనదీప్తి అధికారులను ఆదేశించారు.

# పూలే అంబేడ్కర్ జన జాతర సందర్భంగా
# రక్తదాన శిబిరం

## - కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 1 (క్విక్ టుడే ) :**

ఏప్రిల్ మాసం మహనీయుల మాసంగా కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం కార్యక్రమాలు నిర్వహిస్తుందని,పూలే అంబేద్కర్ జన జాతర సందర్భంగా నల్లగొండ అంబేద్కర్ భవనంలో ఏప్రిల్ 13న రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున తెలిపారు. సోమవారం దొడ్డి కొమరయ్య భవనంలో జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ ఏప్రిల్ 5 బాబు జగ్జీవన్ రామ్ జయంతి, ఏప్రిల్ 11 మహాత్మ జ్యోతిబాపూలే జయంతి,ఏప్రిల్ 14 డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతోత్సవాలు జిల్లాలో ఘనంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఎన్నికల నిబంధనలకు లోబడి జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో మండలాలు,నియోజకవర్గ కేంద్రాల్లో ఘనంగా శ్రద్ధాంజలి ఘటించనున్నట్లు నివాళులు అర్పించనున్నట్లు తెలిపారు. మహనీయుల ఆశయాలను ఆదర్శ లను నేటి యువతకు అందించాల్సినటువంటి బాధ్యత మనందరి పైన ఉందని తెలిపారు. దళితుల సంక్షేమం కొరకు కృషి చేస్తూనే దళితులపై జరుగుతున్న దాడులు అఘాయిత్యాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున కెవిపిఎస్ పోరాడుతుందని తెలిపారు. పాలకులు మారిన ప్రభుత్వాలు మారినా దళితుల సంక్షేమం జీరో అన్నారు. నేటికి సంక్షేమ హాస్టల్స్ కి బిల్లులు చెల్లించలేదని ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు అందడం లేదని ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు అందించే స్థితి అసలే లేదని పేరుకే దళితుల సంక్షేమాన్ని కట్టుబడి ఉన్నామని ఊకదంపుడు ఉపన్యాసాలు మానుకోవాలని సంక్షేమ పథకాలు గ్రీన్ ఛానల్ ద్వారా అమలు చేయాలని తెలిపారు. దేశంలో మతోన్మాదానికి వ్యతిరేకంగా రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు తగు గుణపాఠం చెప్పాలని లౌకిక పార్టీలను గెలిపించాలని కెవిపిఎస్ సంఘం తీర్మానించిందని తెలిపారు. రక్తదాన శిబిరం ప్రారంభకులు డాక్టర్ ధరనీధర్ ప్రముఖ కార్డియో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా భారత స్వాతంత్రం దళితుల స్థితిగతులు పైన సెమినారు నిర్వహిస్తున్నట్టు దీనికి ముఖ్యఅతిథిగా అంబటి నాగన్న హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెమిడాల పరుష రాములు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గాదె నరసింహ బొల్లు రవీందర్ కుమార్ కోడి రెక్క మల్లయ్య ఒంటెపాక కృష్ణ జిల్లా కమిటీ సభ్యులు తక్కెళ్ళపల్లి శ్యామ్ దొంతాల నాగార్జున దోరేపల్లి మల్లయ్య సోమలింగం నర్సింహ శైలజ బొడ్డు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

# పార్లమెంట్ ఎన్నికల్లో అధికార...



మేము ఇచ్చిన ఉద్యోగాల కు సీఎం రేవంత్ ఆర్డర్ పత్రాలు ఇచ్చి గొప్పలకు పోతున్నాడు అని, ఉద్యోగాలు ఇచ్చి కూడా మనం ప్రచారం చేసుకోలేకపోయాం అన్నారు. నిరుద్యోగులను, ఉద్యోగులను రెచ్చగొట్టి కాంగ్రెస్ లాభం పొందింది అన్నారు. కేసీఆర్ ఉన్నన్నీన్నాళ్ళు అన్నదాతలకు స్వర్ణయుగం అయింది అన్నారు. నల్లగొండలో చివరి భూములకు కూడా నీల్లిచ్చిన ఘనత కేసీఆర్ ది అన్నారు. ఇకనైనా మనం చేసిన పనులను ప్రజలకు చెప్పుకుందాం అన్నారు. ఉమ్మడి నల్గొండ లో 3 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసినంఅన్నారు. కాంగ్రెస్ చెప్పిన అబద్ధాలకు ప్రజలు బోల్తా పడ్డారు.. కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందన్నారు. మళ్ళీ ఉళ్లల్లో బోర్ వెల్ బండ్ల మోతలు వినబడుతున్నాయి అన్నారు. రైతుల రుణమాఫీ చేస్తాం అని కాంగ్రెస్ మోసం చేసిం ది. ఇవ్వాళ బ్యాంక్ లు అన్నదాతలను పిడిస్తు న్నాయ్.. రైతుబంధు ఇవ్వకుండా మోసం చేశారు అన్నారు. కోమటిరెడ్డి అన్నదాతలను చెప్పుతో కొడతాం అంటాడు. ఉత్తమ్ ఏమో రైతు బంధు దుబారా అంటున్నాడు. ఇప్పుడు అన్నదాతలు కాంగ్రెస్ వాళ్ళను చెప్పుతో కొట్టాలని, ఎంపీ ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పాలని, నల్లగొండ బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించుకోవాలని కోరారు. రేవంత్ రెడ్డి జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతున్న అంటున్నాడు. నువ్వేమైన జేబు దొంగవా అని అడుగుతున్న అన్నారు. రేవంత్ కు నల్గొండ, ఖమ్మం కాంగ్రెస్ నేతలతోనే డేంజర్ ఉన్నది. నీ పార్టీలోనే ఎక్ నాథ్ షిండే లు ఉన్నారు. రేవంత్ జాగ్రత్తగా ఉండు. పొంకణాల రెడ్డి రేవంత్ రెడ్డి అని విమర్శించారు. 420 హామీలు నెరవేర్చే దాకా నిన్ను వదలం. పోరాటం చేస్తాం అని హెచ్చరించారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత బీజేపీ లోకి పోయే మొట్టమొదటి వ్యక్తి రేవంత్ రెడ్డి. కేస్ లు తప్పించుకునెందుకు బీజేపీ లో చేరుతాడు అని జోష్యం చెప్పారు. సూర్యాపేట శాసనసభ్యులు మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వానికి కనీస సోయి లేదు. అన్నదాతలు చస్తున్నా పట్టింపు లేదు. అక్రమ కేస్ లు పెట్టుడే కాంగ్రెస్కి అలవాటు అయింది. కేస్ లతో మమ్ములను భయపెట్టాలని చూస్తున్నారు అని విమర్శించారు. కాంగ్రెస్ దొంగలు ఫోన్ ట్యాపింగ్ అంటూ నానా యాగీ చేస్తున్నారు. ఒక్కటి కూడా నిజం కాదు. బధనామ్ చేసుడే కాంగ్రెస్ నైజం. కేసీఆర్ పై అక్కసు వెళ్లగక్కుతున్నారు..కాంగ్రెస్ వాళ్ళను ఎక్కడ తిరగనియ్యం. ఎక్కడికక్కడ నిలదిస్తాం. ఇక కేసీఆర్ ప్రతాపం చూస్తారు. కేసీఆర్ అంటేనే భరోసా.. ధైర్యం.. కేసీఆర్ భరోసా ఇవ్వగానే అన్నదాతలు చాలా ధైర్యం గా ఉన్నారు. పోరాటం చేద్దాం అని పిలుపు నిచ్చారు. పనికి రాని చెత్త ఇప్పుడు పార్టీ నుండి బయటకు పోతుంది. ఎవ్వరు పార్టీ మారినా ఎం నష్టం లేదు. సాగర్ డ్యామ్ పైకి పొయ్యి దమ్ము లేదు కాంగ్రెసు వాళ్లకు సాగు నీళ్లు ఇవ్వంటే తప్పించుకు తిరుగుతున్నరు. కాంగ్రెస్ వాళ్లు కాంగ్రెస్ నాయకులకు చెప్పులతో సమాధానం చెప్పేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగు లింగయ్య యాదవ్, నల్లగొండ టిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి. జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు ఎంపీలు తదితర నాయకులు పాల్గొన్నారు

(మొదటి పేజీ తరువాయి)

# కెసిఆర్ దిగజారుడు రాజకీయాలు

అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శలు చేశారు. భారాస నేతలు భారీగా కాంగ్రెస్‌లో చేరుతుంటే ఆయన తట్టుకోలే పోతున్నారని ఎద్దేవా చేశారు. ఆయన మాటల్లో కొంచెమైనా వాస్తవాలు లేవన్నారు. దిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భట్టి మాట్లాడారు. పదేళ్లు సీఎంగా ఉన్న వ్యక్తి ఇంతలా దిగజారుతారా?అని ప్రశ్నించారు. కట్టుకథలు చెప్పి ప్రజలను మభ్యపెట్టాలని ప్రయత్నించారని మండిపడ్డారు. మైక్ సమస్య వస్తే..కరెంట్ కోతలు అంటూ అబద్ధాలు మాట్లాడారని చెప్పారు. బొగ్గు లభించే ప్రాంతానికి 350 కి.మీ. దూరంలో యాదాద్రి పవర్ ప్లాంట్ పెట్టారని దుయ్యబట్టారు. దూరంగా ఉండటం వల్ల థర్మల్ ప్లాంటుకు బొగ్గు సరఫరా కోసం భారీగా ఖర్చువుతోంది. పర్యావరణ అనుమతులు పొందటంలో ఆలస్యం వల్ల నిర్మాణ వ్యయం భారీగా పెరిగింది. తెలంగాణకు 4 వేల మెగావాట్ల విద్యుత్ ఇవ్వాలని విభజన చట్టంలోనే ఉంది. విభజన చట్టం ప్రకారమే రాష్ట్రానికి ఎన్టీపీసీ మంజూరయ్యింది. సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో భద్రాద్రి ఎ÷-లాంట్ నిర్మించాల్సి ఉంది. కానీ, కమిషన్ల కోసం సబ్ క్రిటికల్ టెక్నాలజీతో భద్రాద్రి పవన్ ప్లాంట్ చేపట్టారు. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో విద్యుత్ వినియోగం జరుగుతోంది. గతంలో ఎన్నడూ లేనంతగా నమోదైంది. సరఫరా లేకుంటే ఇంత వినియోగం ఎలా జరిగిందని ప్రశ్నించారు. ఏప్రిల్, మే నెలలోనూ సరిపడా విద్యుత్ ఇచ్చేలా ప్రణాళికలు రూపొందించాం. దేశమంతా గ్రిడ్ అనుసంధానం 2013లోనే యూపీఏ ప్రభుత్వం చేసింది. పదేళ్లలో పాలనలో కేసీఆర్ ఎన్ని హామీలు నెరవేర్చారో చెప్పాలి. అందరికీ రెండు పడకగదుల ఇళ్లు నిర్మించి ఇచ్చారా?ప్రతి మండలంలో బాలబాలికలకు ఇంగ్లిష్ మీడియం స్కూళ్లు, ప్రతి నియోజకవర్గంలో కేజీ టూ పీజీ విద్యాలయాలు నిర్మించారా? దళితులకు మూడెకరాల భూమి పంపిణీ చేశారా? రైతులకు రుణమాఫీ ఐదేళ్లలో పూర్తి చేశారా? వర్షాకాలంలో అధికారంలో ఉన్నది ఎవరు? వాననీటిని రిజర్వాయర్లలో నింపే పరిస్థితి లేకుండా చేసిందెవరు? ప్రపంచంలోనే అత్యద్భుతం అని చెప్పిన కాళేశ్వరం కుంగిపోయింది. అన్ని లెక్కలతో చర్చకు రావడానికి నేను సిద్ధం అని భట్టి విక్రమార్క సవాల్ విసిరారు. అంతేగాకుండా తెలంగాణ ప్రజలపై మాజీ సీఎం కేసీఆర్ మోయలేని భారం మోపారని భట్టివిక్రమార్క అన్నారు. కేసీఆర్ చెప్పేవన్నీ కట్టు కథలేనని అన్నారు. ఇంగిత జ్ఞానం లేకుండా ప్రజలను కేసీఆర్ పక్కదారి పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. నాలుగు వేల మెగావాట్ల పవర్ తెలంగాణకు ఇవ్వాలని విభజన చట్టంలోనే ఉందని చెప్పారు. 2400 మెగావాట్ల పీపీఏ అగ్రిమెంట్లు చేసుకోకుండా కేసీఆర్ కుట్ర చేశారని మండిపడ్డారు. ఆయన పాపం వల్లే ఎన్టీపీసీ రాష్ట్రానికి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు నేతలు లాభం కోసం కాలం చెల్లిన టెక్నాలజీతో భద్రాద్రి పవర్ ప్లాంట్ ఏర్పాటు చేశారన్నారు. ఎన్టీపీసీ వల్ల కరెంట్ యూనిట్‌కు 9 రూపాయలు ఖర్చు అవుతుందని చెప్పారు. ఆ సంస్థకు లక్ష పదివేల కోట్ల రూపాయలను గత కేసీఆర్ ప్రభుత్వం బకాయిలు పెట్టిందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఢిల్లీ పర్యటనకు వస్తున్నామని చెప్పారు. గతంలో పెండింగ్‌లో ఉన్న అంశాలను పూర్తి చేశామని గుర్తుచేశారు. కేసీఆర్ లాగా ప్రధానమంత్రి కలవడానికి పది రోజులు ఇక్కడే ఉండి కుట్రలు చేయలేదన్నారు. తాము ఇతరులతో చర్చలు జరపలేదన్నారు. ఎన్నికల ముందు ఓట్ల కోసం కాల్వల్లోకి కేసీఆర్ నీరు వదిలారన్నారు. ఇప్పటికే తాము ఎలాంటి ఇబ్బంది లేకుండా నీటిని, కరెంట్‌ను అందిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. 2019 లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కసారి మాత్రమే మొదటి నెల ఉద్యోగులకు జీతాలు ఇచ్చిందని... తాము వచ్చిన తర్వాత ప్రతినెల ఒకటో తేదీన జీతాలు ఇచ్చామని చెప్పారు. రూ. 40 వేల కోట్ల పెండింగ్ బిల్లులను పెడితే అవి కూడా ఇచ్చుకుంటూ వచ్చామన్నారు. రూ. 500 గ్యాస్ సిలిండర్, 200 ఉచిత విద్యుత్ ఇచ్చామన్నారు. మహిళలకు వడ్డీలేని రుణాలను ఇచ్చామని చెప్పారు. 5 ఏళ్లలో మహిళలకు వడ్డీలేని లక్ష కోట్ల రుణాలు ఇవ్వాలని టార్గెట్ పెట్టుకున్నామని తెలిపారు. పంట నష్టం జరిగిన వెంటనే రైతులను ఆదుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు ఇచ్చారన్నారు. కాంగ్రెస్ వచ్చాకే వర్షాలు రావడం లేదని కేసీఆర్ అంటున్నారని... జూన్‌లో ప్రభుత్వం బీఆర్ఎస్‌ది కాదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న దగ్గరి నుంచే వర్షాలు రావట్లేదన్నారు. రిజర్వాయర్‌లో ఎక్కడ నీళ్లు లేకున్నా అది కేసీఆర్ పుణ్యమేనని చెప్పారు. నీటిని సద్వినియోగం చేసుకోకపోవడం వల్లే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. కాళేశ్వరంలో నీళ్లు లేకుండా కేసీఆర్ చేశారని భట్టివిక్రమార్క మండిపడ్డారు.

# కేజ్రీవాల్‌కు 15 రోజుల జ్యుడిషియల్

ప్రయత్నం చేస్తున్నారు. ఉద్దేశపూర్వకంగానే ఆయన డిజిటల్ పరికరాల పాస్‌వర్డ్‌లను చెప్పడం లేదు. కొన్ని రోజుల తర్వాత ఆయనను మళ్లీ కస్టడీలోకి తీసుకుంటాం. అప్పటిదాకా జ్యుడిషియల్ కస్టడీ విధించాలని ఈడీ వాదించింది. ఇందుకు న్యాయస్థానం అంగీకరించింది. దీంతో అధికారులు ఆయనను జైలుకు తరలించనున్నారు. కోర్టు లోపలికి వెళ్లే ముందు కేజ్రీవాల్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ చేస్తున్న చర్యలు దేశానికి మంచిది కాదని వ్యాఖ్యానించారు. ఈ కేసులో ఇప్పటికే ఆప్ నేతలు మనీశ్ సిసోదియా, సంజయ్ సింగ్, భారాస ఎమ్మెల్సీ కవిత అరెస్టయి తిహార్ జైల్లో ఉన్న సంగతి తెలిసిందే.

# తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత

## నిప్పుల కుంపటిగా మారడంలో బెంబేలు - మరో రెండుమూడు రోజులు ఇదే పరిస్థితి

**హైదరాబాద్,ఏప్రిల్1:** తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత కొరసాగుతోంది. ఎండలు తీవ్రరూపం దాల్చడంతో జనం బెంబేలెత్తుతున్నారు.ఉదయం 12 గంటలు దాటితే ఎండలు నిప్పుల కుంపటిని తలపిస్తున్నాయి. మరో మూడు రోజులు రికార్డు స్థాయిలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు అంటున్నారు. రాగల మూడు రోజులు సాదారణం కంటే 2 నుంచి 4 డిగ్రీల వరకు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని హెచ్చరించారు. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతులు నమోదు అయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.రాష్ట్రంలో ఎండలు తీవ్రమవుతున్నాయి. ఉదయం నుంచే వేడిగాలులు వీస్తున్నాయి. దక్షిణ తెలంగాణలో సాధారణం కంటే ఎక్కువగా వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నదని హెచ్చరించింది. రాష్ట్రంలో ఎండలు తీవ్రమై గాలిలో తేమతగ్గిందని వాతావరణ కేంద్రం తెలిపింది. గాలిలో తేమ శాతం తగ్గడంతో పొడిగాలులు వీస్తున్నాయని వివరించింది. ఈ నెలలో ఎండలు అధికంగానే ఉంటాయని, తెలిపింది.

(మొదటి పేజీ తరువాయి)

# ఇరిగేషన్ రంగాన్ని సర్వనాశనం చేసిన కెసిఆర్

తలదించుకోవాలి.. ముందు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. కాళేశ్వరంలో కమిషన్ల కోసం అంచనాలు పెంచారని చెప్పారు. కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పజెప్పిందే కేసీఆర్ అని నిప్పులు చెరిగారు. కేసీఆర్, జగన్ దోస్తీతో తెలంగాణకు అన్యాయం జరిగిందని.. కృష్ణా నుంచి జగన్ అక్రమంగా నీళ్లను తరలిస్తున్నా కేసీఆర్ నోరు మెదపలేదని ఉత్తమ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ హయాంలోనే ఏపీకి ఎక్కువ నీళ్లు తరలి వెళ్లాయన్నారు. కేసీఆర్ భయాందోళనలో ఉన్నాడు.. అందుకే పొలం బాట పట్టారని చెప్పారు. కేసీఆర్ పొంకనాలకు పోయి పార్టీని నాశనం చేశాడని విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్లలోనే కుప్పకూలిందని.. పార్లమెంట్ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో బీఆర్ఎస్ కనుమరుగవుతుందని మంత్రి ఉత్తమ్ చెప్పారు. ఇన్ని మాటలు మాట్లాడుతున్న కెసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు పంట బీమా ఎందుకు కల్పించలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అడిగారు. దేశంలో పంట బీమా కల్పించని ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్సేనని ధ్వజమెత్తారు. పార్లమెంటు ఎన్నికల తరువాత బిఆర్ఎస్ కనుమరుగుకావడం ఖాయమని జోస్యం చెప్పారు. 24 గంటల పవర్ పాలసీ కొనసాగిస్తున్నామని, నిమిషం పవర్ కట్స్ ఎక్కడా లేవన్నారు. తెలంగాణ రైతాంగం, ఇరిగేషన్‌ను సర్వనాశనం చేసి వ్యక్తి కెసిఆర్ అని, అందుకు ఆయన సిగ్గుపడాలి, తలదించుకోవాలి, తెలంగాణ జనాలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇరిగేషన్ రంగాన్ని కెసిఆర్ నాశనం చేయడంతో పాటు దోపిడీ చేశారని ఆరోపణలు చేశారు. కాళేశ్వరం గురించి మాట్లాడేందుకు కెసిఆర్‌కు సిగ్గుండాలని, కాళేశ్వరంలో కమిషన్ల కోసం అంచనాలు పెంచారని, కళ్ల ముందే కాళేశ్వరం కుంగినా మాట్లాడటం మూర్ఖత్వం కిందకు వస్తుందని ఉత్తమ్ ధ్వజమెత్తారు. కేసీఆర్ మాట్లాడిన ప్రతి మాట అబద్ధమే అని.. ఆయన డిప్రెషన్, ఫ్రస్టేషన్‌లో ఉన్నారంటూ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్, ఆయన కుటుంబసభ్యులు తప్ప బీఆర్ఎస్‌లో ఎవరూ మిగలరన్నారు. పదేండ్లలో పంట నష్టం జరిగితే కేసీఆర్ రూపాయి కూడా ఇవ్వలేదని గుర్తుచేశారు. ఇరిగేషన్‌పై మాట్లాడే అర్హత కేసీఆర్‌కు లేదన్నారు. ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పచెప్తామని బీఆర్ఎస్ చీఫ్ ఒప్పుకున్నారని గుర్తుచేశారు. కేసీఆర్ - జగన్ కలిసి ఉమ్మడి నల్గొండ, ఖమ్మం జిల్లాలపై కుట్ర చేశారని ఆరోపించారు.

# నిరుద్యోగులకు భారంగా టెట్ ఫీజులు

## సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం



**హైదరాబాద్,ఏప్రిల్1:** టెట్ ఫీజుల పెంపుపై సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగుల నుంచి అధిక ఫీజులు వసూలు చేయడం తగదని హితవుపలికారు. సీటెట్‌తో పోల్చితే టెట్ ఫీజులు రెట్టింపు ఉన్నాయని విమర్శించారు. అధిక ఫీజులకు నిరసనగా బీఈడీ, డీఈడీ వాళ్లు పోరాడుతున్నా, అభ్యర్థులు రోడ్లెక్కి ఉద్యమిస్తున్న ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం?.. ఇదేనా మీ సోకాల్డ్ ప్రజా పాలన? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హరీశ్ రావు లేఖ రాశారు. 'టెట్ ఫీజులు భారీగా పెంచడం వల్ల నిరుద్యోగులకు నష్టం కలుగుతున్నది. ఎస్సీ, ఎస్టీ దివ్యాంగ విద్యార్థులకు ఇచ్చే రాయితీని ప్రభుత్వం విస్మరించింది. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులు, నిరుద్యోగుల నుంచి అధిక ఫీజులు వసూలు చేయడం బాధాకరం. దీన్నీ బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. బీఆర్ఎస్ హయాంలో ఒక పేపర్, రెండు పేపర్లు రాసినా రూ.400 మాత్రమే ఫీజు ఉండేది. ప్రస్తుతం ఒక పేపర్‌కు రూ.వెయ్యి, రెండు పేపర్లకు రూ.2 వేలు వసూలు చేస్తున్నారు. సీబీఎస్సీ నిర్వహించే సీటెట్‌తో పోల్చితే డబుల్‌గా ఉండటం గమనార్హం.రిజర్వ్‌డ్ విద్యార్థులకు ఫీజు రాయితీ కల్పించకుండా, జనరల్ కేటగిరీ విద్యార్థులతో సమానంగా ఫీజు అమలు రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధం. సీటెట్‌లో ఎస్సీ, ఎస్టీలకు సీబీఎస్ఈ ఫీజు రాయితీ అమలు చేస్తున్నది. మన రాష్ట్రంలో ఏపీసెట్, ఐసెట్ ప్రవేశ పరీక్షల్లోనూ ఫీజుల రాయితీ అమలు చేస్తున్నారు. టెట్‌లో మాత్రం తెలంగాణ ప్రభుత్వం రాయితీ ఇవ్వడం లేదు. ఫీజు రాయితీ కల్పించకపోవడాన్ని నిరసిస్తూ బీఈడీ, డీఎడ్ అభ్యర్థులు పోరాడుతున్నారు. పుస్తకాలు వదిలి రోడ్లపైకి వచ్చి ఉద్యమిస్తున్నారు. అయినా ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేదు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం.. ఇదేనా మీ సోకాల్డ్ ప్రజా పాలన' అని లేఖలో పేర్కొన్నారు.

# ఖరారు కానున్న 4 కాంగ్రెస్ ఎంపి సీట్లు

కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కడియం చేరిక నేపథ్యంలో వరంగల్ సీటుపై ఆసక్తి పెరిగింది. మాదిగ వర్గానికి ఈ సీటు ఇవ్వాలని మాదిగ జేఏసీ డిమాండ్ చేస్తోంది. కడియం కుటుంబాన్ని మాదిగ వర్గంగా పరిగణించకూడదని విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ నుంచి ప్రవీణ్ రెడ్డి, సంతోష్ కుమార్ టికెట్ ఆశిస్తున్నారు. తీన్మార్ మల్లన్న పేరు తాజాగా తెరపైకి వచ్చింది. హుస్నాబాద్ స్థానాన్ని అసెంబ్లీ ఎన్నికల సమయంలో పొన్నం ప్రభాకర్ కోసం ప్రవీణ్ రెడ్డి వదులుకున్నారు. ముగ్గురిలో అధిష్టానం ఎవరి వైపు మొగ్గు చూపుతోందన్నది ఆసక్తికరంగా మారింది. అసదుద్దీన్ ఓవైసీ పోటీ చేస్తున్న హైదరాబాద్ స్థానం కోసం టెన్నిస్ స్టార్ సానియా మీర్జాతో పాటు షానవాజ్ తుబసం పేర్లను పరిశీలిస్తున్నారు. పెండింగ్ లో ఉన్న ఈ నాలుగు స్థానాలతో పాటు సికింద్రాబాద్ అభ్యర్థి మార్పుపై చర్చించే అవకాశం ఉంది. దానం నాగేందర్ పేరును అధిష్టానం ఇప్పటికే ప్రకటించింది. బీఆర్ఎస్ నుంచి గెలిచి ఎమ్మెల్యే పదవికి దానం నాగేందర్ రాజీనామా చేయలేదు. ఆయనను మార్చే పక్షంలో పరిశీలనలో బొంతు రామ్మోహన్ సహా మరికొందరి పేర్లున్నాయి.

# కవిత మధ్యంతర బెయిల్ పిటిషన్ ...

వేసింది. గత నెల 15న హైదరాబాద్‌లోని తన నివాసంలో కవితను ఈడీ అరెస్టు చేసి మరుసటి రోజు రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచిన సంగతి తెలిసిందే. ముందుగా ఈడీ 10 రోజుల కస్టడీకి కోరగా.. న్యాయస్థానం ఏడు రోజులకు అనుమతి ఇచ్చింది. అనంతరం మరో ఐదు రోజులు కస్టడీకి ఇవ్వాలని కోరగా.. మూడు రోజులకు అనుమతించింది. ఈడీ కస్టడీ మార్చి 26న ముగియడంతో.. అదే రోజు కోర్టులో దర్యాప్తు సంస్థ అధికారులు ఆమెను హాజరు పరిచారు. ఆ తర్వాత కవితకు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించడంతో తిహాడ్ జైలుకు తరలించారు. కవిత తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. తన కుమారుడికి పరీక్షలు ఉండటంతో బెయిల్ ఇవ్వాలంటూ కోర్టుకెళ్లారు కవిత. ఏప్రిల్ 16వ తేదీ వరకు బెయిల్ కావాలంటూ పిటిషన్ వేశారు. తీహార్ జైలులో ఉన్న కవితకు 14రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ మార్చి 26 న కోర్టు ఆదేశాలిచ్చింది. లిక్కర్ కేసులో కవిత పేరు లేకున్నా అరెస్ట్ చేశారన్నారు ఆమె తరపు లాయర్. అరుణ్ పిళ్ళై స్టేట్మెంట్ లోని అంశాలను కోర్టులో ప్రస్తావించారు. 9 స్టేట్మెంట్ లు ఒకరకంగా ఉంటే.. పదో రిప్లే పూర్తి విరుద్దంగా ఉందన్నారు. 18నెలల ముందు దాఖలు చేసిన చార్జ్ షీటులో నిందితురాలిగా కవిత పేరు లేదన్నారు సింఘ్వీ. ఈడీ విచారణకు సహకరించినా కవితను అరెస్ట్ చేశారని కోర్టుకు తెలిపారు. కవితకు వ్యతిరేకంగా బుచ్చిబాబు స్టేట్మెంట్ ఫస్ట్ లో ఉన్నా.. ఆ తర్వాత ఇతర వాగ్మూలాలు భిన్నంగా ఉన్నాయన్నారు సింఘ్వీ.

# జర్నలిస్టుల పై బీజేపీ దాడిని ఖండిస్తున్నాం

## తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి, సంగారెడ్డి జిల్లా ఇంచార్జి గొల్ల జాన్



**హైదరాబాద్, ఏప్రిల్ 01 :** ఉప్పల్ ప్రెస్ క్లబ్ లో మల్కాజిగిరి బీజేపీ అభ్యర్థి హుజురాబాద్ లో ఎస్సీ ల పై దాడి చేయించారని వాటి వివరాలను ప్రెస్ క్లబ్ లో వివరిస్తున్న సమయంలో బీజేపీ కార్యకర్తలు గుండాలలాగా ప్రవర్తించి వారి పై భౌతిక దాడులకు దిగడం, ఫర్నిచర్ ను ధ్వంసం చెయ్యడం అనాగరిక చర్య అని ఖండించారు. అదే విదంగా వార్త కవర్ చేస్తున్న విలేకరి పైన దాడి చెయ్యడం దారుణమని అన్నారు. దాడి చేసిన వారి పై కేస్ నమోదు చేసి రిమాండ్ కు పంపించాలని డిమాండ్ చేశారు. సత్యం నిజాలు చెప్పే వారంటే బీజేపీ కి భయం అని వాటిని అరికట్టడం కోసం భౌతిక దాడులకు దిగడం వారికి ఏపాటి ఓర్పు,సహనం ఉందొ తెలుస్తోందని కావున మళ్ళీ బీజేపీ అధికారంలోకి వస్తే మాత్రం ప్రశ్నించిన వారు ఎవరైన సరే విలేఖరులు కూడా బాధితులే కాబట్టి దేశంలో విద్వేశం తగ్గి శాంతి సామరస్యం ఉండాలంటే బీజేపీ చేస్తున్న అన్యాయాలను మీడియా ప్రచారం చేసి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి వారిని ఓడగొట్టాలని కోరారు. జర్నలిస్టుల పై ఎటువంటి దాడిలు జరిగినా కాంగ్రెస్ పార్టీ ఖండిస్తుందని అన్నారు.పోలీస్ వారు కూడా నిందితులను అరెస్టు చెయ్యాలని డిమాండ్ చేశారు.

# చీర్యాలలో రెడ్డి సంఘం భవనం ప్రారంభం

## ముఖ్య అతిథులుగా హాజరైన సింగిరెడ్డి లక్ష్మారెడ్డి, ఎంపీపీ ఇందిరా లక్ష్మి నారాయణ





**కీసర, ఏప్రిల్ 01** : రెడ్డి హక్కుల సాధన కోసం రెడ్డి బిడ్డలందరు ఐక్యత్యతో ముందుకుపోవాల్సిన అవసరం ఎంతైన ఉందని సింగిరెడ్డి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. కీసర మండలంలోని చిర్యాల్ గ్రామంలో రెడ్డి భవన ప్రారంభోత్సవం జరిగింది. భవన స్థల దాత సింగిరెడ్డి కృష్ణా రెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవంకు ముఖ్య అతిథిలుగా సింగిరెడ్డి లక్ష్మా రెడ్డి, మండల ఎంపీపీ మలారపు ఇందిరా లక్ష్మీ నారాయణ లు హాజరై ప్రారంభించారు. నేడు మారుతున్న కాలంలో రెడ్డిలందరు ఐక్యంగా ఉండి ఆర్థికంగా, రాజకీయంగా బలంగా ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో చిర్యాల్ గ్రామ మాజీ సర్పంచ్ తుంగ ధర్మేందర్, మాజీ ఉప సర్పంచ్ జిల్లాల తిరుమల రెడ్డి,బండారు నీలం రెడ్డి, పిఏసీఎస్ డైరెక్టర్ రామిడి శ్రీనివాస్ రెడ్డి, సింగిరెడ్డి అంజిరెడ్డి, జంగా రెడ్డి, సంజీవ రెడ్డి, హన్మంత్ రెడ్డి, కొండల్ రెడ్డి, రామిడి రామిరెడ్డి, మల్లా రెడ్డి, సింగిరెడ్డి భాస్కర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పాపి రెడ్డి, రెడ్డి సంఘ నేతలు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని బలపరచాలి

### : శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ సుమన్



**శంషాబాద్, ఏప్రిల్ 01 :** ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ బి సుమన్ పిలుపునిచ్చారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ప్రజల్లో చైతన్యం కలిగించడం కోసం మునిసిపల్ సిబ్బందితో శంషాబాద్ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కమిషనర్ బి. సుమన్. బండ్లగూడ కమిషనర్ శరత్ చంద్ర తో కలిసి ఆయన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ప్రజాస్వామ్యానికి పునాది అయిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వినియోగించుకోవాలని అన్నారు. రాబోయే ఐదు సంవత్సరాల వరకు తమకు నచ్చిన నాయకున్ని ఎన్నుకోవడానికి ఈ ఓటు హక్కు ఎంతో ఉపయోగపడుతుందని. దీనిని ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తమకు నచ్చిన నాయకుడికి గాని పార్టీకి గాని ఓటు వేయాలని లేదా ఎవరు నచ్చని పక్షంలో నోటాకు ఓటు వేయాలని సుమన్ తెలిపారు. ప్రజలకు రాజ్యాంగం కల్పించిన బ్రహ్మాస్త్రం ఓటు హక్కు అని దీనిని ఉపయోగించుకొని ప్రజాస్వామ్యాన్ని మరింత పటిష్టం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మయ్య మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ అన్ని డివిజన్ ల మహిళా కాంగ్రెస్ కమిటీల నియామకం







**నిజాంపేట్, ఏప్రిల్ 01 :** తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత మొగిలి రావు గారి ఆదేశాలతో, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆర్. లక్ష్మి గారి అధ్యక్షతన ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ లో అన్ని డివిజన్ల మహిళా కాంగ్రెస్ కమిటీలను నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరా ఏర్పాటు చేయడం జరిగింది. అట్టి కమిటీలకు సంబందించిన నియామక పత్రాలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేసారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లడుతూ మహిళల అన్ని రంగాల్లో ముందుండాలని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాన్ని ప్రతి ఒక్క మహిళకు వివరించి అందరికి పథకాలు అందేలా చూడాలని, రానున్న ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించే విధంగా ప్రతి ఒక్కరు పని చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షేక్ రఫియా బేగం, సెక్రటరీ జాజుల రమ్య, అన్ని డివిజన్ల మహిళా కాంగ్రెస్ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది

## మాజీమంత్రి నిరంజన్ రెడ్డి విమర్శలు

**హైదరాబాద్,ఏప్రిల్1:** రాష్ట్రంలో రైతుల పరిస్థితి చూస్తుంటే కన్నీళ్లు వస్తున్నాయని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. సాగునీరు ఇవ్వకుండా ప్రభుత్వం చోద్యం చూస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతులు పంటలు తగులబెట్టుకుంటుంటే బాధ కలుగుతుందన్నారు. రైతులకు వ్యతిరేకం గా మంత్రి తుమ్మల మాట్లాడటం బాధకలిగిందని వెల్లడించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. కష్టపడి సాగుచేసిన రైతు తన పొలాన్ని తగులబెట్టుకునే దుస్థితి దాపురించిందన్నారు. కాంగ్రెస్ మంత్రులు, నేతలు రైతుల దగ్గరికి ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నించారు. రైతుల దగ్గరికి వెళ్లే ధైర్యం కాంగ్రెస్ మంత్రులు, నేతలకు లేదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అదనంగా ఏదో వస్తుందని ఆశపడ్డామని రైతులు ఆవేదన చెందుతున్నారని చెప్పారు. హోల్‌సేల్‌గా కాంగ్రెస్ మోసం చేస్తుందనుకోలేదని బాధపడుతున్నారని పేర్కొన్నారు. ఆత్మవంచన చేసుకొని ఎందుకు మాట్లాడు తున్నారని ప్రశ్నించారు. మంత్రిని చూస్తే జాలేస్తున్నదని, ఎవరిని మెప్పించడానికి పాట్లుపడు తున్నారని అడిగారు. ఉద్యమం సమయంలో చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి సీఎంలుగా ఉన్నపుడు వాళ్ల దృష్టిలో పడటానికి కేసీఆర్‌ను ఇంతకంటే ఎక్కువగా తిట్టారని విమర్శించారు. తర్వాత కేసీఆర్ దగ్గరికి వచ్చి మంత్రివర్గంలో పనిచేసి ఇప్పుడు మళ్లీ పక్క పార్టీలోకి పోయి తిడుతున్నారని చెప్పారు. ఇలాంటివి ఎన్నో చూశాం, ఎంతో మందిని చూశాం.. అమావాస్య తర్వాత పౌర్ణమి వస్తుంది. అన్ని అమావాస్యలు మావి కావు, అన్ని పౌర్ణమిలు మీవి కావన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతులకు చేసినవన్నీ తుమ్మలకు తెలుసన్నారు. చేతనైతే రైతు భరోసా రూ.15 వేలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. తాము చేసినదానికంటే రైతులకు ఎక్కువ మేలు చేయాలని సూచించారు. కేసీఆర్, కాళేశ్వరం ప్రాజెక్టుపై బురద చల్లే దుర్బుద్ధే కనిపించిందని విమర్శించారు. రైతులకు నీళ్లు ఇవ్వాలన్న సోయి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు.ఉత్తర తెలంగాణలో సగటుకంటే ఎక్కువ వర్షపాతం నమోదయిందని, దక్షిణ తెలంగాణలో వర్షపాతం కొంచెం తక్కువ ఉందని చెప్పారు. చరిత్రలో ఎన్నడూ లేనంత వదరగ గోదావరిలో గత వర్షాకాలంలో వచ్చిందన్నారు. అత్యధిక వరద వల్లనే మేడిగడ్డ బరాజ్‌లో రెండుమూడు పిల్లర్లకు నష్టం కలిగిందని చెప్పారు. ఇప్పుడు ఎత్తిపోస్తున్న నీళ్లే రెండు నెలల కింద ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ తెచ్చిన కరువని ఆరోపించారు. కాంగ్రెస్‌కు పాలన చేతగాక మందిమీద నిందలు వేస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. అధికారంలో ఉన్నవాళ్లు మాటలతో ఎక్కువ రోజులు దృష్టి మరల్చలేరన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కరువుకు కేరాఫ్‌గా కాంగ్రెస్ పాలన ఉండేదని,
నిబద్ధత ఉంటే రైతు దశ మార్చవచ్చని కేసీఆర్ నిరూపించారని తెలిపారు. వ్యవసాయం చేయొచ్చని రైతులకు కేసీఆర్ భరోసా కల్పించారని చెప్పారు.

# అబద్ధాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

## గద్వాల ఎమ్మెల్యే బండ్ల విమర్శలు

**జోగులాంబ గద్వాల,ఏప్రిల్:** అబద్ధపు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంతోనే కరువు వచ్చిందని, కరెంట్ కష్టాలు ప్రారంభమయ్యాయని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం పిలుపుమేరకు సోమవారం జిల్లాలోని కేటిదొడ్డి మండలం ఉమిత్యాల గ్రామ శివారులో గల వ్యవసాయ పొలంలో ఎండిన పంటలను బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..100 రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తానన్న ఆరు గ్యారెంటీలు అటకెక్కాయని ధ్వజమెత్తారు. డిసెంబర్ 9న రూ.2 లక్షల రుణమాఫీ అంటూ హామీ ఇచ్చిన కాంగ్రెస్ అన్నదాతలను పూర్తిగా ఆగం చేసిందని మండిపడ్డారు. జిల్లా వ్యాప్తంగా ఎండిన పంటలకు ప్రతి ఎకరాకు రూ. 25వేల నష్ట పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు పరిహారం ఇచ్చేవరకు ప్రభుత్వాన్ని వెంటాడుతామని హెచ్చరించారు. ఎమ్మెల్యే వెంట ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

# ఆస్తి తగాదాలో తమ్ముడిపై అన్న దాడి

**కామారెడ్డి,ఏప్రిల్1:** కామారెడ్డి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. ఆస్తి కోసం మానవ సంబంధాలను మరిచి తమ్ముడిపై అన్న, వదిన దాడి చేశారు. ఈ విషాదకర సంఘటన జిల్లాలోని దోమకొండ మండలం అంబారీపేటలో చోటు చేసుకుంది. ఆస్తి తగాదాల నేపథ్యంలో తమ్ముడి క్షౌరశాలకి వెళ్లి మరీ కత్తితో దాడి చేశారు. స్థానికులు వెంటనే క్షతగాత్రుడిని దవాఖానకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# దంచికొడుతున్న ఎండలు

## 43 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు

**నల్లగొండ,ఏప్రిల్1:** రాష్ట్రంలో ఎండలు దంచికొడుతున్నాయి. ఇప్పటికే పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 43 డిగ్రీల గరిష్టానికి చేరుకున్నాయి. సూర్యుడి ప్రతాపంతో ఉదయం నుంచే ఉక్కపోత మొదలవుతున్నది. పొద్దున 9 గంటలకే భానుడు భగభమంటున్నాడు. రాబోయే 5 రోజులపాటు ఉష్ణోగ్రతలు మరింత తీవ్రంగా ఉంటాయని హైదరాబాద్ వాతారణ కేంద్రం తెలిపింది. 15 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది. ఉత్తర తెలంగాణ జిల్లాలకు వడగాడ్పుల ముప్పు అధికంగా ఉంటుందని పేర్కొంది. నల్లగొండ జిల్లాలోని శివన్నగూడెంలో అత్యధికంగా 43.1 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డయింది. మరో రెండు రోజుల్లో ఉష్ణో గ్రతలు 44 డిగ్రీలకు చేరే అవకాశం ఉన్నట్టు అధికారులు తెలిపారు. కాగా, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబ్ నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ
గద్వాల, నాగర్ కర్నూల్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీచేశారు.

# ఎపి కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా ఖరారు

**న్యూఢిల్లీ,ఏప్రిల్1:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ పడే అభ్యర్థుల జాబితాను కాంగ్రెస్ పార్టీ ఖరారు చేసినట్లు సమాచారం. 117 అసెంబ్లీ స్థానాలకు, 17 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేశారు. ఈ జాబితాను మంగళవారం అధికారికంగా ప్రకటించనున్నట్లు ఏపీ కాంగ్రెస్ పీసీసీ ప్రెసిడెంట్ వైఎస్ షర్మల పేర్కొన్నారు. ఇక సీనియర్ నేత, మాజీ పీసీసీ రఘువీరా రెడ్డి ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నట్టు సమాచారం. అటు అసెంబ్లీ, ఇటు లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయనని, కేవలం ప్రచారంలో మాత్రమే పాల్గొంటానని రఘువీరారెడ్డి అధిష్టానానికి చెప్పినట్లు సమాచారం. ఇక కడప ఎంపీ అభ్యర్థిగా వైఎస్ షర్మిల పేరును ఖరారు చేసినట్లు తెలుస్తోంది. కాకినాడ నుంచి పల్లం రాజు, బాపట్ల నుంచి జేడీ శీలం, రాజమండ్రి నుంచి గిడుగు రుద్రరాజు పోటీ చేయనున్నట్లు సమాచారం.

# కేశవరావుకు మతిభ్రమించింది

## మాజీ ఎమ్మెల్యే రసమయి విమర్శలు

**హైదరాబాద్,ఏప్రిల్1:** ఎంపీ కేశవరావు కు మతి భ్రమించినట్లుందని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మిలియన్ మార్చ్‌లో కేశవరావును కొడిగుడ్లతో కొట్టిన ఘటనలను గుర్తు చేసుకోవాలన్నారు. ఇవాళ పాట లేదు మాట లేదని కేశవరావు మాట్లాడుతున్నారని.. ఆయన భాష ఎవరికి అర్థం కాదన్నారు. కేశవరావు బిడ్డ అంటే ఎవరో తెలియదని.. అలాంటి ఆమెకు కేసీఆర్ హైదరాబాద్ మేయర్ పదవి ఇచ్చారన్నారు. పాటకు చరిత్ర లేకపోతే జయ జయహే తెలంగాణ పాటను రాష్ట్ర గీతంగా ఎలా తీసుకున్నారని రసమయి ప్రశ్నించారు. తెలంగాణ సంస్కృతిని అవమానించడం కేకేకు సరికాదన్నారు. కేశవరావు వెంటనే కళాకారులకు క్షమాపణ చెప్పాలని రసమయి డిమాండ్ చేశారు. లేదంటే ఆయన ఇంటి ముందు ధూం ధాం నిర్వహిస్తామన్నారు. ఓట్ల కోసం గద్దర్ అన్నను వాడుకున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీదన్నారు. కాంగ్రెస్ పార్టీ మొదట్నుంచి తెలంగాణ బతుకుల మీద విషం చిమ్ముతూనే ఉందన్నారు. కడియం కావ్యకు బీఆర్ఎస్ పార్టీలో సభ్యత్వం లేదన్నారు. కడియం శ్రీహరి ఏ బడిలో చదువుకున్నారో.. ఎక్కడ బడి చెప్పారో ఎవరికీ తెలియదన్నారు. కడియం శ్రీహరి మాదిగ ద్రోహి అని.. మాదిగ జాతి అంటేనే ఆయనకు కళ్ల మంట అని రసమయి పేర్కొన్నారు. కడియం శ్రీహరి వైఖరి వల్లనే తాడికొండ రాజయ్య, ఆరూరీ రమేష్ వెళ్ళిపోయారని రసమయి అన్నారు. మాదిగలకు ఒక్క సీటు కూడా కాంగ్రెస్ పార్టీ ఇవ్వలేదన్నారు.కాంగ్రెస్ పార్టీ మాదిగలకు సీటు ఇవ్వకపోతే చావు డప్పు కొడుతామన్నారు.

# పెన్షన్ల నిలిపివేతలో టిడిపి హస్తం మండిపడ్డ మంత్రి బొత్స సత్యానారాయణ

**విశాఖపట్నం,ఏప్రిల్1:**ఏపీలో పెన్షన్ల పంపిణీ అంశం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. పెన్షన్ల పంపిణీకి పది రోజుల సమయం పడుతుందన్న ఏపీ ప్రభుత్వ ప్రకటనపై టీడీపీ అభ్యం తరం చెబుతోంది. తాజాగా ఈ అంశంపై మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. ప్రత్యేక ంగా ప్రజల్ని ఏప్రిల్ ఫూల్ చేస్తున్నారని అన్నారు. పెన్షన్లు ఆపేయాలని ఎవరు ఎన్నికల కమిష న్‌కు వెళ్లారని ప్రశ్నిస్తూ.. ఇప్పుడు తిరిగి తమపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నూటికి నూరు శాతం పేదవాడి మీద కక్షతో, పేదవాడికి అందకుండా చూడాలని బుద్ధితో ఇలా చేసు _న్నారని ఆరోపించారు. ఫోరం ఫర్ సిటిజన్ డెమోక్రసీ పేరుతో నిమ్మగడ్డ రమేష్ లాంటి వ్యక్తులు, చంద్రబాబుకు వత్తాసు పలికేందుకు ఇదంతా చేశారని దీనిని తీవ్రంగా ఆక్షేపిస్తున్నామన్నారు. చంద్రబాబు నంగనాచిలా ప్రత్యేక ఏర్పాటు చేయాలని లేఖలు రాస్తున్నారని మండిపడ్డారు. పెన్షన్ ఇవ్వడంలో అక్కడ అవినీతి జరిగిందంటే తాను తలదించుకొని వస్తానన్నారు. వాలంటీర్ వ్యవస్థలోఎవరో తప్పు చేస్తే అందరికీ దాని ఆపాదించడం కరెక్ట్ కాదన్నారు. పెన్షన్ పంపిణీకి ప్రత్యేకమైన వ్యవస్థ ఏర్పాటు చేస్తామన్నారు. వాలంటీర్లో, తాత్కాలిక ఉద్యోగులైనా మెర్సి లెటర్ పెట్టుకుంటే కన్సిడర్ చేస్తారని... అలాంటిది వారికి అవకాశాలు ఉండవా అని అన్నారు.

# డబ్బులు పంచి బీఆర్ఎస్ గెలవాలని చూస్తుంది

**- వంద కోట్లు ఎక్కడివి అంత డబ్బు ఎట్లా సంపాందించారో వెంకట్రామిరెడ్డి చెప్పాలి**
**- పరిపాలనలో కేసీఆర్ ను అనుసరిస్తున్న రేవంత్**
**- రైతులకు అపాయింట్మెంట్ ఇవ్వని కేసీఆర్ పొలం బాట పట్టే అర్హత లేదు**
**- బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు**
**- దౌల్తాబాద్ మండలంలో బీజేపీ నాయకుల విస్తృత స్థాయి సమావేశం**





**సిద్దిపేట, ఏప్రిల్ 1**

ప్రభుత్వ ఉద్యోగిగా పని చేసిన మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డికి రూ.వంద కోట్లు ఎక్కడివని, ఎలా సంపాదించారో ప్రజలకు చెప్పాలని బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు డిమాండ్ చేశారు. సోమవారం దుబ్బాక నియోజకవర్గం లోని దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణను దోచుకున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావుకు, అబద్దాలతో అధికారంలోకి వచ్చినటువంటి రేవంత్ రెడ్డికి తేడా ఏమీ లేదని, పరిపాలనలో రేవంత్ రెడ్డి కూడా మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు బాటలోనే నడుస్తున్నారని విమర్శించారు. రైతులకు కష్టం వచ్చిందని బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు తెలియదా అని ప్రశ్నించారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఒక రైతు ఆయన అపాయింట్మెంట్? కోసం వస్తే నీవు అపాయింట్ మెంట్ ఇవ్వకపోతే ఉత్తరం రాసి చనిపోయిన సంగతి నీకు తెలియదా అని గుర్తు చేశారు. పంట పొలాలను సందర్శించే హక్కు కేసీఆర్ కు లేదన్నారు. ఎమ్మెల్యేలు పార్టీ మారి వేరే పార్టీలకు వెళితే వారిని కుక్కలు, నక్కలు అనడం కేసీఆర్ కు సిగ్గుచేటన్నారు. రేవంత్ రెడ్డి కి, చంద్రశేఖర్ రావుకు మెదక్ పార్లమెంట్ నుంచి గుణపాఠం చెప్పాలన్నారు. ముచ్చటగా మూడోసారి ప్రధానమంత్రిగా మోడీ అవుతారని జోస్యం చెప్పారు. మెదక్ పార్లమెంట్ నుంచి బీఆర్ఎస్ పార్టీకి అభ్యర్థి దొరకడం లేదని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి తోటి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు కుమ్మక్కయ్యారన్నారు. డబ్బులు పంచి ఎన్నికల్లో ఇతర పార్టీలు గెలవాలని చూస్తే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. తెలంగాణలో 14 సీట్లలో బీజేపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మాజీ ఐఏఎస్ మెదక్ పార్లమెంటు సభ్యులు వెంకట్రాం రెడ్డి ఎన్నికల ప్రచారంలో రూ.100 కోట్ల తో విద్యార్థులకు చదువు చెప్పిస్తానని చెబుతున్నావు, ఎక్కడి నుండి రూ. 100 కోట్లు తెచ్చావో చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని ఆస్పత్రులు, మెడికల్ షాపులు సీజ్ చేస్తాం

**- ఫార్మాసిస్ట్ లేకుండా మందులివ్వొద్దు - డీఎంహెచ్ఓ శ్రీనివాస్**
**- సిద్దిపేట పట్టణంలోని పలు ఆస్పత్రులు, మెడికల్ షాపుల్లో ఆకస్మిక తనిఖీ**

**సిద్దిపేట, ఏప్రిల్ 1**



ఆస్పత్రులు, మెడికల్ షాపు యజమానులు ప్రతి ఒక్కరూ వైద్య శాఖ సూచనలు, నిబంధనలు పాటించాలని, నిబంధనలు అతిక్రమించిన ఆస్పత్రి, మెడికల్ షాపుని సీజ్ చేస్తామని డీఎంహెచ్ఓ శ్రీనివాస్ అన్నారు. సోమవారం సిద్దిపేట పట్టణంలోని పలు ఆస్పత్రులు, మెడికల్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత లేని వైద్యులచే చికిత్స చేయించడం అధిక ఫీజులు వసూలు చేయడం, నిబంధనం ప్రకారం ఫైర్ సేఫ్టీ





మేజర్స్ ని పాటించకపోవడం, నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న ప్రాథమిక చికిత్సాలయంన్ని క్లోజ్ చేశానని చెప్పారు. మందుల షాపుల్లో ఫార్మసిస్టు లేకపోవడం, అర్హత లేని వారిచే మందులును ప్రజలకు పంపిణీ జరుగుతుందని, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం తగినన్ని సదుపాయాలు, అర్హత కలిగిన డాక్టర్లను నియమించుకోవాలని సూచించారు. మందుల షాపుల్లో ఫార్మసిస్టు ద్వారా మందులు ప్రజలకు పంపిణీ చేయాలన్నారు.ప్రైవేట్ ఆస్పత్రుల యజమా న్యాలు కొత్తగా ఆసుపత్రిలు నడుపుకోవాలను కున్నవారు తప్పకుండా రిజిస్ట్రేషన్ చేయించు కోవాలని, రిజిస్ట్రేషన్ గడువు పూర్తయిన ఆసుపత్రుల యజమాన్యాలు రెన్యువల్ చేయిం చుకోవాలన్నారు. ప్రైవేట్ ఆస్పత్రుల నిబంధన ప్రకారం రిజిస్ట్రేషన్ చేయించుకోకుండా లేదా గడువు పూర్తయిన ఆసుపత్రులు రెన్యువల్ చేయించుకోకుండా నిర్వహిస్తున్న వారిపైన, ప్రైవేట్ ఆస్పత్రుల ఆక్ట్ ప్రకారం శిక్షించడం జరుగుతుందని ఆదేశించారు. ఇప్పటి నుండి ఆసుపత్రుల పైన, ప్రథమ చికిత్స కేంద్రాల పైన, మందుల షాపుల పైన తనిఖీలు కొనసాగుతూనే ఉంటాయన్నారు. నిబంధనకు లోబడి ఎవరైనా ప్రవర్తిస్తే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. వారి వెంట డిప్యూటీ డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీనివాస్, డా. వినోద్ బాబ్జి, డిప్యూటీ డెమో నవీన్ చైతన్య, డేనియల్, తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట లో కల్తీ నెయ్యి స్వాధీనం

**- నిర్వాహకుడు అరెస్టు - సిద్దిపేట టూ టౌన్ సీఐ ఉపేందర్**







**సిద్దిపేట, ఏప్రిల్ 1**

సిద్దిపేట మున్సిపాలిటీ 35 వ వార్డు దోబీగల్లీలో కల్తీ నెయ్యి తయారు చేస్తూ ప్రజలని మోసగిస్తున్న వ్యక్తిని సిద్దిపేట టూ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. సోమవారం సీఐ ఉపేందర్, ఎస్ఐలు వెంకట్ రెడ్డి, రాజేశం లు తెలిపిన వివరాల ప్రకారం... మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఇస్లావత్ గోవింద్ సిద్దిపేట పట్టణం 35 వ వార్డులో కల్తీ నెయ్యి తయారు చేస్తూ విక్రయిస్తున్నట్టు చెప్పారు. గత కొంతకాలంగా ఫామాయిల్, డాల్డా కలిపి కల్తీ నెయ్యి తయారు చేస్తున్నారని, నాలుగు లీటర్ల నూనె, నాలుగు లీటర్ల డాల్డా లో 200 గ్రాముల అస్సలు నెయ్యి కలిపి ఎనిమిది లీటర్ల నెయ్యిలా మార్చి ప్రజలకు అమ్ముతున్నాడని చెప్పారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వ్యక్తిని అరెస్టు చేసి కల్తీ నెయ్యికి తయారు చేస్తున్న ముడి పదార్థాలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఎవరైనా కల్తీ పదార్థాలు విక్రయిస్తే చట్ట ప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ సిబ్బంది భాస్కర్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులను క్షుణ్ణంగా తెలుసుకోవాలి




**- ప్రీసైడింగ్ అధికారులు డైరీ మెయింటైన్ చేయాలి**
**- పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తాం**
**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మనుచౌదరి**
**- లోకసభ ఎన్నికలపై ప్రీసైడింగ్, అసిస్టెంట్ ప్రీసైడింగ్ అధికారులకు దిశానిర్దేశం**



**సిద్దిపేట, ఏప్రిల్ 1** ఎన్నికల విధులను క్షుణ్ణంగా తెలుసుకో వాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మనుచౌదరి అధికారులకు సూచిం చారు. లోక సభ ఎన్నికలు 2024 పోలింగ్ విధుల నిర్వహణ పై సిద్దిపేట ఆర్డీవో ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ పాల్గొని ఎన్నికల ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ లోక సభ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఎన్నికల పోలింగ్ లో పాల్గొనే ప్రతి ఒక్క ప్రిసైడింగ్, అండ్ అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారి క్షుణ్ణంగా తెలుసుకోవాలన్నారు. మాక్ పోలింగ్ మొదలుకొని పోలింగ్ ముగింపు వరకు ప్రతి పనిని ఎన్నికల మార్గదర్శకత ప్రకారం నిర్వహించి ధ్రువీకరించాలన్నారు. అవసరమైతే ఈవీఎంల రీప్లేస్మెంట్, ఈవీఎంల పనితీరు, పీఓ, ఏపీఓ, ఓపిఓల ప్రత్యేక విధులు ఖచ్చితంగా తెలుసుకొని రూల్స్ ప్రకారం పని చేయాలన్నారు. అదే విధంగా ప్రిసైడింగ్ అధికారి డైరీ ని మెయింటైన్ చేయాలన్నారు. ఎన్నికల పోలింగ్ విధులకు సంబంధించి ఎన్నికల అధికారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలను పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఆర్డీవో, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి సదానందం, మాస్టర్ ట్రైనింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అభిలాశ్ రెడ్డి కి ఆదియోగి అవార్డు



**- వేములవాడ ఉగాది పురస్కారాల్లో పాల్గొన్న సిద్దిపేట నాట్య మయూరి కూచిపూడి అకాడమీ విద్యార్థులు**

**సిద్దిపేట, ఏప్రిల్ 1** వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ వారు సోమవారం నిర్వహించిన ఉగాది పురస్కారాలు, కల్చరల్ డాన్స్ ఫెస్టివల్ లో సిద్దిపేట నాట్యమయూరి కూచిపూడి అకాడమీ విద్యార్థులు అలరించారు. వారి ప్రదర్శనకి కూచిపూడి కళాకారుడు, డాక్టర్ కళా అశోక్, మాస్టర్ అభిలాష్ రెడ్డి కి ఆది యోగి అవార్డు లభించింది. పాల్గొన్న విద్యార్థులకి నటరాజ స్వామి అవార్డు ను ప్రదానం చేశారు. అభిలాశ్ రెడ్డి కి ఆయన మిత్రులు, బంధువులు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

# రాజన్నను దర్శించుకున్న కొండారాజన్న

**సిరిసిల్ల,ఏప్రిల్1:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అంతకు ముందు మంత్రికి అర్చకులు ఘన స్వాగతం పలికి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గతంలో దేవుడి మాన్యాలు కబ్జాకు గురయ్యాయని తెలిపారు. సర్వే నంబర్ల ద్వారా దేవాలయాలకు హద్దులు గుర్తించి కాపాడుతామని మంత్రి పేర్కొన్నారు.

# సన్‌రైజర్స్‌కు గుజరాత్ షాక్..

## అహ్మదాబాద్‌లో తేలిపోయిన ఎస్ఆర్‌హెచ్ బ్యాటర్లు

**అహ్మదాబాద్:** ఫలితాలతో సంబంధం లేకుండా గత రెండు మ్యాచ్‌లలో దూకుడుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ మళ్లీ మొదటికొచ్చింది. బ్యాటింగ్ వైఫల్యంతో అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్ చేతిలో పరాజయం పాలైంది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ఎస్ఆర్‌హెచ్.. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 162 పరుగులకే పరిమితమైంది. అభిషేక్ శర్మ (20 బంతుల్లో 29, 2 ఫోర్లు, 2 సిక్సర్లు), అబ్దుల్ సమద్ (14 బంతుల్లో 29, 3 ఫోర్లు, 1 సిక్సర్)లు టాప్ స్కోరర్లు. అనంతరం ఛేదనను గుజరాత్ ఆడుతూ పాడు తూ పూర్తిచేసింది. సాయి సుదర్శన్ (36 బంతుల్లో 45, 4 ఫోర్లు, 2 సిక్సర్లు), డేవిడ్ మిల్లర్ (27 బంతుల్లో 44, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) రాణించడంతో ఆ జట్టు 19.1 ఓవర్లలోనే 3 వికెట్లు మాత్రమే కోల్పోయి హైదరాబాద్‌ను ఏడు వికెట్ల తేడాతో చిత్తు చేసింది. మోహిత్ శర్మ (3/25)కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.రైజర్స్ ఆది నుంచే..ముంబైతో మ్యాచ్‌లో నరాల్లో కరెంట్ నింపుకున్న వాడిలా ఊగిపోయి ఆడిన ట్రావిస్ హెడ్ (19) గుజరాత్‌తో మాత్రం ఆ మ్యాజిక్ రిపీట్ చేయలేకపోయాడు. అజ్మతుల్లా వేసిన తొలి ఓవర్లోనే బ్యాక్ టు బ్యాక్ ఫోర్లు కొట్టిన అతడు.. ఏడో ఓవర్లో నూర్ అహ్మద్ బౌలింగ్‌లో క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. క్రీజులో ఉన్నంతసేపు ధాటిగా ఆడిన అభిషేక్‌ను మోహిత్ శర్మ తన మొదటి ఓవర్ చివరి బంతికి పెవిలియన్ చేర్చాడు. మార్క్మ్ (17) విఫలమవగా.. ఎస్ఆర్‌హెచ్ భారీ ఆశలు పెట్టుకున్న హెన్రిచ్ క్లాసెన్ (13 బంతుల్లో 24, 1 ఫోర్లు, 2 సిక్సర్లు) ఉన్నంతసేపు మెరుపులు మెరిపించినా రషీద్ ఖాన్ బౌలింగ్‌లో బౌల్డ్ అవడంతో హైదరాబాద్ ఆశలు అడుగంటాయి.ఆడుతూ పాడుతూ..మోస్తరు లక్ష్యాన్ని గుజరాత్ ఆడుతూ పాడుతూ ఛేదించింది. ఓపెనర్లు వృద్ధిమాన్ సాహా (25), శుభ్‌మన్ గిల్ (36)లు తొలి వికెట్‌కు 4.1 ఓవర్లలో 36 పరుగులు జోడించారు. సాహాను



షాబాజ్ అహ్మద్ వెనక్కి పంపినా సాయి సుదర్శన్‌తో కలిసి గిల్ గుజరాత్‌ను నడిపించాడు. గిల్ ఔట్ అయ్యాక డేంజరస్ బ్యాటర్ డేవిడ్ మిల్లర్.. సుదర్శన్ అండతో మ్యాచ్‌ను పూర్తిగా గుజరాత్ వైపునకు తిప్పేశాడు. హైదరాబాద్ బౌలర్లు ఏమాత్రం ప్రభావం చూపకపోవడంతో ఈ ఇద్దరూ స్వేచ్ఛగా పరుగులు సాధించారు.సంక్షిప్త స్కోర్లుహైదరాబాద్ : 20 ఓవర్లలో 162/8 (అభిషేక్ 29, సమద్ 29, మోహిత్ శర్మ 3/25, నూర్ అహ్మద్ 1/32)

# ఐపీఎల్‌లో చెన్నై జోరుకు ఢిల్లీ క్యాపిటల్స్ బ్రేక్

**విశాఖపట్నం:** ఐపీఎల్-17లో రెండు మ్యాచ్‌ల ఓటముల తర్వాత ఢిల్లీ క్యాపిటల్స్ బోణీ కొట్టింది. తొలి విడత షెడ్యూల్‌లో భాగంగా ఢిల్లీకి సొంత మైదానంగా ఉన్న విశాఖపట్నంలోని వీడీసీఏ క్రికెట్ స్టేడియంలో డిఫెండింగ్ చాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్‌ను 20 పరుగుల తేడాతో చిత్తు చేసింది. తన రీఎంట్రీలో రిషభ్ పంత్ (32 బంతుల్లో 51, 4 ఫోర్లు, 3 సిక్సర్లు) తొలి అర్ధ సెంచరీతో చెలరేగగా డేవిడ్ వార్నర్ (35 బంతుల్లో 52, 5 ఫోర్లు, 3 సిక్సర్లు), పృథ్వీ షా (27 బంతుల్లో 43, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) రెచ్చిపోయి ఆడటంతో నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 191 పరుగులు చేసింది. అనంతరం ఛేదనలో సీఎస్‌కే 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 171 పరుగులకే పరిమితమైంది. అజింక్యా రహానే (30 బంతుల్లో 45, 5 ఫోర్లు, 2 సిక్సర్లు) టాప్ స్కోరర్ కాగా ధోనీ (16 బంతుల్లో 37 నాటౌట్, 4 ఫోర్లు, 3 సిక్సర్లు) మెరుపులు మెరిపించాడు. ఢిల్లీ బౌలర్ ఖలీల్ అహ్మద్ (2/21) చెన్నైని ఆదిలోనే కోలుకోలేని దెబ్బతీయగా ముకేశ్ కుమార్ (3/21) అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఈ మ్యాచ్‌లో ఖలీల్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.ఢిల్లీ బాదుడు మంత్రం..టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ఢిల్లీ బ్యాటర్లు ఆది నుంచే చెన్నై బౌలర్లపై విరుచుకుపడ్డారు. గత రెండు మ్యాచ్‌లలో బెంచ్‌కే పరిమితమై పృథ్వీ షా.. చెన్నైతో పోరులో రీఎంట్రీ ఇచ్చాడు. ఒకవైపు వార్నర్, మరోవైపు పృథ్వీ షాలు సీఎస్‌కే బౌలర్లను ఉతికారేశారు. తొలి 4 ఓవర్ల దాకా బంతికి ఓ పరుగు అన్నట్టుగా సాగిన ఢిల్లీ స్కోరుబోర్డు.. చాహర్ వేసిన ఐదో ఓవర్ నుంచి వేగం పుంజుకుంది. ఆ ఓవర్లో వార్నర్.. 6, 4, 4 తో బాదుడుకు గేట్లు తీశాడు. ఆ తర్వాత బాదుడు షా వంతు. ముస్తాఫిజుర్ వేసిన ఆరో ఓవర్లో షా హ్యాట్రిక్ బౌండరీలతో అలరించాడు. ఈ ఇద్దరూ వంతులు వేసుకున్నట్టుగా చెన్నై బౌలర్లను లక్ష్యంగా చేసుకోవడంతో ఢిల్లీ స్కోరు పరుగులెత్తింది. ఎట్టకేలకు ఈ జోడీని పదో ఓవర్లో ముస్తాఫిజుర్ విడదీశాడు.పంత్ ధనాధన్..ఆరు బంతుల వ్యవధిలోనే ఓపెనర్ల నిష్క్రమించిన ఢిల్లీకి చెన్నై తురుపుముక్క మతీశ పతిరాన ఒకే ఓవర్లో రెండు షాకులిచ్చాడు. 15వ ఓవర్లో అతడు.. మిచెల్ మార్ష్ (12), ట్రిస్టన్ స్టబ్స్‌ను ఔట్ చేశాడు. కానీ మరో ఎండ్‌లో



ఉన్న పంత్.. క్రీజులో కుదురుకునేదాకా నెమ్మదిగా ఆడి ఆ తర్వాత గేర్ మార్చాడు. తొలి 23 బంతుల్లో 23 పరుగులే చేసిన ఢిల్లీ కెప్టెన్.. తర్వాత 9 బంతుల్లోనే 28 పరుగులు రాబట్టాడు. ఇందులో 3 ఫోర్లు, 2 భారీ సిక్సర్లున్నాయి. 32 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తిచేశాడు.ఖలీల్, ముకేశ్ ధాటికి చెన్నై విలవిలభారీ ఛేదనలో చెన్నైకి ఆరంభంలోనే షాకులు తగిలాయి. ఢిల్లీ బౌలర్ ఖలీల్ అహ్మద్ కొత్త బంతితో నిప్పులు చెరిగాడు. తొలి ఓవర్లోనే గైక్వాడ్ (1)ను ఔట్ చేసిన అహ్మద్.. తన రెండో ఓవర్లో రచిన్ రవీంద్ర (2)ను వెనక్కి పంపి చెన్నైని కోలుకోలేని దెబ్బతీశాడు. ఖలీల్‌కు తోడు ఇషాంత్ శర్మ కూడా కట్టడి చేయడంతో మొదటి 5 ఓవర్లలో చెన్నై 23 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ క్రమంలో అజింక్యా రహానే, డారిల్ మిచెల్ (26 బంతుల్లో 34, 1 ఫోర్, 2 సిక్సర్లు) చెన్నైని పోటీలోకి తెచ్చారు. మూడో వికెట్‌కు ఈ ఇద్దరూ 68 పరుగులు జోడించారు. 11 ఓవర్లు ముగిసేటప్పటికి చెన్నై 3 వికెట్లు కోల్పోయి 78 పరుగులు చేసింది.ఆరంభ ఓవర్లలో చెన్నైని ఖలీల్ కట్టడి చేస్తే మిడిల్ ఓవర్స్‌లో ముకేశ్ కుమార్ షాకులిచ్చాడు. అతడు వేసిన తొలి ఓవర్లో 2 పరుగులిచ్చి 2 కీలక వికెట్లు పడగొట్టాడు. క్రీజులో కుదురుకున్న రహానేతో పాటు సమీర్ రిజ్విని ఒకే ఓవర్లో ఔట్ చేయడంతో చెన్నై కష్టాలు తీవ్రమయ్యాయి. ఆఖర్లో జడేజా (21 నాటౌట్), ఈ సీజన్‌లో తొలిసారి బ్యాటింగ్‌కు వచ్చిన ధోనీల పోరాటం ఆ జట్టు ఓటమి అంతరాన్ని మాత్రమే తగ్గించగలిగింది.సంక్షిప్త స్కోర్లుఢిల్లీ: 20 ఓవర్లలో 191/5 (వార్నర్ 52, పంత్ 51, షా 43, పతిరాన 3/31, జడేజా 1/43) చెన్నై : 20 ఓవర్లలో 171/6 (రహానే 45, ధోనీ 37 నాటౌట్, ఖలీల్ 2/21, ముకేశ్ 3/21)

# మియామి ఓపెన్.. బోపన్న జోడీదే డబుల్స్ టైటిల్

**ఫ్లోరిడా:** మియామి ఓపెన్ ఫైనల్‌లో భారత స్టార్ టెన్నిస్ ప్లేయర్ రోహన్ బోపన్న, ఆస్ట్రేలియా సహచరుడు మాథ్యూ ఎబ్డెన్‌తో కలిసి అదరగొట్టాడు. కొద్దిరోజుల క్రితమే ఆస్ట్రేలియా ఓపెన్ మెన్స్ డబుల్స్ టైటిల్ నెగ్గిన ఈ జోడీ.. తాజాగా మియామి ఓపెన్‌లోనూ జోరు కొనసాగించింది. శనివారం రాత్రి ముగిసిన పురుషుల డబుల్స్ ఫైనల్ పోరులో బోపన్న ద్వయం.. 6-7 (7-3), 6-3, 10-6 తేడాతో ఇవాన్ డోడిగ్ (క్రొయేషియా), ఆస్టిన్ క్రాయిసెక్ (అమెరికా)పై గెలిచింది. గంటా 42 నిమిషాల పాటు సాగిన ఈ పోరులో బోపన్న జోడీ తొలి గేమ్‌లో వెనుకబడ్డా తర్వాత పుంజుకుని వరుస గేమ్స్‌లో ప్రత్యర్థిని చిత్తు చేసింది.ఈ విజయం ద్వారా 44 ఏండ్ల వయసులో 'ఏటీపీ మాస్టర్స్ 1000' టైటిల్ నెగ్గిన ఆటగాడిగా బోపన్న నయా చరిత్ర సృష్టించాడు. బోపన్నకు ఇది 14వ ఏటీపీ మాస్టర్స్ ఫైనల్ కాగా ఆరో మాస్టర్స్ టైటిల్. మొత్తంగా అతడి కెరీర్‌లో ఇది 26వ డబుల్స్ టైటిల్. ఈ టోర్నీలో బోపన్న ఫైనల్ చేరిన నేపథ్యంలో భారత దిగ్గజ టెన్నిస్ ఆటగాడు లియాండర్ పేస్ తర్వాత ఏటీపీ నిర్వహించే అన్ని (9) మాస్టర్స్ ఈవెంట్స్‌లో ఫైనల్ ఆడిన రెండో భారత ఆటగాడిగా నిలిచాడు.రిబాకినాకు షాక్..మహిళల సింగిల్స్‌లో నాలుగో సీడ్ కజకిస్తాన్ ప్లేయర్ ఎలీనా రిబాకినాకు అన్‌సీడెడ్ అమెరికన్ క్రీడాకారిణి డానియల్ కొలిన్స్ షాకిచ్చింది. ఆదివారం జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్స్‌లో కొలిన్స్.. 7-5, 6-3 తేడాతో రిబాకినాను చిత్తు చేసి మహిళల టైటిల్ గెలుచుకుంది.




# మానవాళి మనుగడపై ఏఐ ప్రభావం

## : ఎలన్ మస్క్ కీలక వ్యాఖ్యలు

ఏఐ మానవాళికి ముప్పుగా పరిణమిస్తుందనే ఆందోళనలపై టెస్లా చీఫ్, ఎక్స్ బాస్ ఎలన్ మస్క్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇటీవల జరిగిన గ్రేట్ ఏఐ డిబేట్ వేదికగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ముప్పుల గురించి మస్క్ మాట్లాడారు. ఏఐతో మానవాళికి ప్రమాదకర ముప్పు పొంచిఉండే అవకాశం 10 నుంచి 20 శాతం వరకూ ఉందని అన్నారు. కానీ ఏఐతో ముప్పు కంటే అది అందించే ప్రయోజనాలు విలువైనవని మస్క్



ఇప్పటికీ భావిస్తున్నారు.ఏఐతో మానవాళి అంతమవు తుందనేందుకు కొన్ని అవకాశాలు ఉన్నాయనేది తన ఆలోచనని, ఏఐతో మనుషులకు 10 నుంచి 20 శాతం వరకూ ముప్పు ఉంటుందని జెఫ్ హింటన్ అంచనాతో తాను ఏకీభవి స్తానని మస్క్ చెప్పుకొచ్చారు. అయితే ఏఐతో అందివచ్చే సానుకూల అంశాలతో ప్రతికూల ప్రభావాలను అధిగమి ంచవచ్చని అన్నారు. ఏఐ మానవాళికి విఘాతం కలిగిస్తుందని గత ఏడాది నవంబర్‌లో మస్క్ చెప్పుకొచ్చారు. ఏఐ నియం త్రణకు నిబంధనలు అవసరమని నొక్కిచెప్పిన మస్క్ ఏఐని మెరుగు పరుస్తూ ఓపెన్ఏఐకి దీటుగా సొంతంగా చేశారు.

# టీ20ల్లో విరాట్ కోహ్లీని దాటేసిన డేవిడ్ వార్నర్




**హైదరాబాద్:** టీ20 క్రికెట్‌లో అత్యధిక పరుగులు సాధించిన అయిదవ క్రికెటర్‌గా డేవిడ్ వార్నర్ నిలిచాడు. ఆ జాబితాలో అతను విరాట్ కోహ్లీని దాటేశాడు. ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఆడుతున్న వార్నర్.. చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో ఆ మైలురాయిని అందుకున్నాడు. నిన్నటి మ్యాచ్‌లో వార్నర్ 35 బంతుల్లో 52 పరుగులు చేశాడు. దాంట్లో అయిదు ఫోర్లు, మూడు సిక్సర్లు ఉన్నాయి. 148.73 స్ట్రయిక్ రేట్‌తో అతను స్కోరింగ్ చేశాడు.వార్నర్ 373 మ్యాచుల్లో 12,195 పరుగులు స్కోర్ చేశాడు. అతని బ్యాటింగ్ యావరేజ్ 37.17గా ఉన్నది. ఇక స్ట్రయిక్ రేట్ 140.22గా ఉంది. దీంట్లో 8 సెంచరీలు, 102 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. బెస్ట్ స్కోర్ 135 రన్స్. ఇక విరాట్ కోహ్లీ 379 మ్యాచుల్లో 12,175 రన్స్ చేశాడు. అతని యావరేజ్ 41.55గా ఉంది. స్ట్రయిక్ రేట్ 133.54గా నమోదు అయ్యింది. కోహ్లీ ఖాతాలో 8 సెంచరీలు, 93 ఫిఫ్టీలు ఉన్నాయి. అతని బెస్ట్ స్కోర్ 122.టీ20 క్రికెట్ ఫార్మాట్‌లో అత్యధిక పరుగులు చేసిన క్రికెటర్‌గా వెస్టిండీస్ బ్యాటర్ క్రిస్ గేల్ ఉన్నాడు. అతను 463 మ్యాచుల్లో 14,562 రన్స్ చేశాడు. అతని యావరేజ్ 36.22గా ఉంది. స్ట్రయిక్ రేట్ 144.75గా ఉంది. గేల్ తన కెరీర్‌లో 22 సెంచరీలు, 88 ఫిఫ్టీలు చేశాడు. ఉత్తమ స్కోరు 175 రన్స్.

# ఫైనల్ ఓవర్‌లో ధోనీ హిట్టింగ్.. ఆ పవర్ స్ట్రోక్స్ చూడాల్సిందే.. వీడియో




**వైజాగ్:** ఢిల్లీ క్యాపిటల్స్‌తో ఆదివారం జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు 20 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. అయితే ఈ మ్యాచ్‌లో చెన్నై జట్టు మాజీ కెప్టెన్ ధోనీ తన పవర్ హిట్టింగ్ ఎలా ఉంటుందో చూపించాడు. ఈ సీజన్‌లో తొలి సారి బ్యాటింగ్ చేసిన అతను.. కేవలం 16 బంతుల్లో 37 రన్స్ చేశాడు. 231 స్ట్రయిక్ రేట్‌తో చెలరేగిపోయాడు. వాస్తవానికి చెన్నై జట్టు మ్యాచ్ నెగ్గే పరిస్థితి లేకున్నా.. చివరి ఓవర్‌లో ధోనీ కొన్ని పవర్‌ఫుల్ స్ట్రోక్స్‌తో క్రికెట్ ప్రేమికుల్ని అలరించాడు.అన్రిచ్ నోర్జా వేసిన ఫైనల్ ఓవర్‌లో అతను 20 రన్స్ రాబట్టాడు.
దాంట్లో రెండు ఫో ర్లు, రెండు సిక్సర్లు ఉన్నాయి. ఈ సీజన్‌లో తొలి రెండు మ్యాచ్‌లను అతను ఆడలేదు. ఈ మ్యా చ్‌లో ఆడిన తొలి బంతికే బౌండరీ కొట్టాడు. 192 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన చెన్నై జట్టు ఆరు వికెట్లు కోల్పోయి 171 రన్స్ మాత్రమే చేసింది. ఈ సీజన్‌లో ఢిల్లీ తొలి విక్టరీ నమోదు చేసింది.

# బంగ్లాదేశ్‌తో రెండో టెస్టు.. శ్రీలంక భారీ స్కోరు



**ఛటోగ్రామ్ :** బంగ్లాదేశ్‌తో ఛటోగ్రామ్ వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో భాగంగా శ్రీలంక భారీ స్కోరు సాధించింది. 314/4 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో రెండో రోజు ఆట ఆరంభించిన లంకేయులు జోరు కొనసాగించారు.
కెప్టెన్ ధనంజయ డిసిల్వ (70), కమిందు మెండిస్ (92), చండిమాల్(59)లు రాణించడంతో తొలి ఇన్నింగ్స్‌లో లంక 531 పరుగుల భారీ స్కోరు చేసింది.అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన బంగ్లా.. రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఒక వికెట్ నష్టానికి 55 పరుగులు చేసింది.

# సీనియర్ ఉద్యోగులకు జాబ్ సెర్చ్ పీరియడ్ : స్వచ్ఛందంగా వైదొలగే ఆఫర్ ప్రకటించిన మెకిన్సే




గ్లోబల్ మేనేజ్‌మెంట్ కన్సల్టింగ్ కంపెనీ మెకిన్సే ఉద్యోగుల సంఖ్యను కుదించేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. సీనియర్ ఉద్యో గులు ఇతర ఉద్యోగాల కోసం స్వచ్ఛందంగా కంపెనీ నుంచి తప్పుకునే ఆఫర్‌ను ప్రకటించింది.
ఆయా ఉద్యోగులకు తొమ్మిది నెలల పాటు జాబ్ సెర్చ్ పీరియడ్‌ను అందు బాటులోకి తీసుకొచ్చింది. ఈ తొమ్మిది నెలల కాలంలో వారికి కంపెనీ పూర్తి వేతనం చెల్లిస్తుంది.ఈ తొమ్మిది నెలల్లో క్లైంట్ ప్రాజెక్టుల్లో ఉద్యోగులు నిమగ్నం కాకుండా ఇతర ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునే ప్రయత్నాలు చేపట్టవచ్చు. కార్యాలయ పనిగంటల్లోనూ వీరు ఉద్యోగ ప్రయత్నాలు చేసే వెసులుబాటు కల్పించింది. వందలాది సీనియర్ ఉద్యోగులకు మెకిన్సే ఈ ఆఫర్ ప్రకటించింది.

# విక్రమ్ బర్త్ డే స్పెషల్.. తంగలాన్ అనౌన్స్‌మెంట్ ఆన్ ది వే.. !



ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడు కోలీవుడ్ హీరో చియాన్ విక్రమ్ ఈ స్టార్ యాక్టర్ నటిస్తున్న ప్రాజెక్టుల్లో ఒకటి తంగలాన్ . మలబార్ సోయగం మాళవిక మోహనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీలో మాళవిక ఇదివరకెన్నడూ కనిపించని విధంగా.. కంప్లీట్ డీగ్లామరైజ్‌డ్ రోల్‌లో నటిస్తున్నట్టు.. తంగలాన్ నుంచి షేర్ చేసిన మాళవికా మోహనన్ లుక్ క్లారిటీ ఇచ్చేస్తుంది. తంగలాన్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తోంది.కాగా ఏప్రిల్ 17న విక్రమ్ బర్త్ డే. ఈ నేపథ్యంలో తంగలాన్ మేకర్స్ రిలీజ్ డేట్ ను ప్రకటిస్తారని సమాచారం. త్వరలోనే దీనిపై అధికారిక అప్‌డేట్ కూడా రానున్నట్టు టాక్. పా రంజిత్ దర్శకత్వంలో తమిళ్ అడ్వెంచరస్ హిస్టారికల్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న
ఈ సినిమాను 2024 ప్రథమార్థంలో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్టు ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. ఈ మేరకు ఏప్రిల్ నెలలోనే రిలీజ్ డేట్‌పై క్లారిటీ ఇవ్వనున్నట్టు తెలుస్తోంది.తంగలాన్ గ్లింప్స్ వీడియో సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. తంగలాన్ 2డీ, 3డీ ఫార్మాట్లలో కూడా విడుదల కాబోతుంది. పార్వతి తిరువొత్తు మరో ఫీ మేల్ లీడ్ రోల్ లో నటిస్తున్నారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ (కేజీఎఫ్)లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కిస్తోన్న ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్, నీలమ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. ఈ మూవీకి జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు.



# ఆ ఊహ ఒక్క రోజులో జరిగింది కాదు..

## విజయ్ దేవరకొండ ప్రశ్నకు చిరంజీవి రిప్లై



త్వరలోనే ఫ్యామిలీ స్టార్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు విజయ్ దేవరకొండ ఏప్రిల్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇదిలా ఉంటే రౌడీబాయ్, మెగాస్టార్ చిరంజీవి ఒకే ఫ్రేములో ఉంటే ఎలా ఉంటుంది.
ఓ ఈవెంట్‌లో టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవితో రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ చిట్‌చాట్ చేశాడు. ఏవీలో మెగాస్టార్ జర్నీ చూస్తుంటే భావోద్వేగానికి గురయ్యానని చెప్పాడు విజయ్ . ఈ రోజు తాను ఈ స్థితిలో ఉంటానని ఎప్పుడూ అనుకోలేదన్నాడు. మీరు మెగాస్టార్ , పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత అవుతారని ఊహించారా అని విజయ్ దేవరకొండ అడిగాడు. దీనికి చిరంజీవి మాట్లాడుతూ..ఆ ఊహ ఒక్క రోజులో జరిగింది కాదు. నా మనసులో నిత్యం కొన్ని విజువల్స్ చూసేవాడిని. స్కూల్‌లో, కాలేజీలలో డ్రామాలు, నాటకాల్లో పాల్గొని ఉత్తమ నటుడి అవార్డులు అందుకున్నాను. ప్రజలు నన్ను గుర్తించి మెచ్చుకునేవారు. నాకు చాలా గర్వంగా అనిపించేది. ఆ ప్రశంస నాలో కోరికను పెంచింది. దీంతో సెలబ్రిటీలు చాలా ఎక్కువ అటెన్షన్ పొందుతారని తెలుసుకున్నా.నా ఇష్ట దేవుడైన హనుమంతుడిని ప్రార్థిస్తూ.. నేను నా కల కోసం పని చేస్తూనే ఉన్నాను. నన్ను నేను నమ్ముకుని ఇండస్ట్రీలో పెద్దగా ఎదిగాను. నేను అలాంటి స్థాయికి చేరుకుంటానని నాకు తెలుసునన్నాడు. చిరంజీవి కూడా మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చారన్న విజయ్ దేవరకొండ.. మీ కుటుంబంలో ఫ్యామిలీ స్టార్ ఎవరని చిరును అడిగాడు. చిరంజీవి స్పందిస్తూ.. తన తండ్రి తన ఫ్యామిలీ హీరో అని, ఫ్యామిలీ స్టార్ అని అన్నారు. మా నాన్న సంపాదించేది తక్కువే అయినా, అమ్మానాన్నల బాగోగులు చూసుకునేవాడని చెప్పాడు.

# స్టేజ్‌పై భార్య రమాతో కలిసి రాజమౌళి డ్యాన్స్..



# వీడియో వైరల్

దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తెలుగు సినిమాను పాన్ ఇండియా లెవెల్‌కు తీసుకెళ్లిన ఘనత ఆయనకే దక్కుతుంది. అయితే, జక్కన్నలో మరో టాలెంట్ ఉందని ఇప్పుడే తెలిసింది. ఇటీవలే జరిగిన ఓ ఫ్యామిలీ ఫంక్షన్‌లో స్టెప్పులేసి అందరినీ ఆశ్చర్యపరిచారు ఎసినిమాలోని ఏఆర్ రెహమాన్ కంపోజ్ చేసిన 'అందమైన ప్రేమరాణి..' అంటూ సాగే హిట్ పాటకు అదిరేలా స్టెప్పులేసి అందరినీ ఆకట్టుకన్నాడు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఈ డ్యాన్స్ వీడియో సినీ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటోంది. జక్కన్న డ్యాన్స్ వీడియో చూసిన నెటిజన్లు, సినీ ప్రియులు 'మీలో ఈ టాలెంట్ కూడా ఉందా..?' అంటూ ఆశ్చర్యపోతున్నారు.ఇండస్ట్రీలో ఓటమి ఎరుగని దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న రాజమౌళి.. బాహుబలి, ఆర్ఆర్ఆర్ లాంటి హిట్ సినిమాల తరువాత 29 తో బిజీగా మారాడు. టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేశ్‌బాబు హీరోగా తెరకెక్కనున్న ఈ సినిమా ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులను పూర్తిచేసుకుంటోంది. రాజమౌళి ప్రతి సినిమాకు తన భార్య రమానే కాస్ట్యూమ్ డిజైనర్ అన్న విషయం తెలిసిందే.

# ఐపీఎల్ మేనియాను బీట్ చేసి మరీ.. టిల్లు 2 తాజా వసూళ్లు ఇవే..!

టాలీవుడ్ యువ హీరో సిద్దు జొన్నలగడ్డ కాంపౌండ్ నుంచి వచ్చిన ప్రాజెక్ట్ డీజే టిల్లు సీక్వెల్ ప్రాజెక్ట్ టిల్లు 2 నరుడా డోనరుడా ఫేం మల్లిక్‌రామ్ డైరెక్ట్ చేసిన టిల్లు 2 మార్చి 29న విడుదలై ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేస్తోంది.టిల్లు 2 వరల్డ్ వైడ్ బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లతో దూసుకెళ్తుంది.ఈ చిత్రం ఓపెనింగ్ వీకెండ్‌లో రూ.68.1 కోట్లు వసూళ్లు రాబట్టి.. రూ.50 కోట్ల క్లబ్‌లోకి ఎంటరయ్యే దిశగా వెళ్తుంది. మూడు రోజుల థియాట్రికల్ జర్నీలో కలెక్షన్ల విషయంలో నైజాం ఏరియా కీలక పాత్ర పోషించిందనే ట్రేడ్ విశ్లేషకుల అంచనా. ఆదివారం ఒక్కరోజే టిల్లు 2 నైజా ఏరియాలో రూ.3.30 కోట్లు రాబట్టింది. నైజాంలో మూవీ మొత్తం వసూళ్లు రూ.10.50 కోట్లు.. ఓ వైపు ఐపీఎల్ మేనియా కొనసాగుతున్నా ఓపెనింగ్ వీకెండ్‌లో రూ.10 కోట్ల క్లబ్‌లోకి చేరిపోయి తన స్టామినా ఏంటో మరోసారి రుజువు చేస్తున్నాడు సిద్దు జొన్నలగడ్డ.టిల్లుకు మాస్ ఆడియెన్స్ ఏ రేంజ్ లో కనెక్ట్ అయ్యారో తాజా వసూళ్లు చెప్పకనే చెబుతున్నాయి. ఈ మేనియా ఇలాగే కొనసాగితే టిల్లు 2 అతి త్వరలోనే రూ.100 కోట్ల క్లబ్‌లోకి ఎంటరవడం పక్కా అని అర్థమవుతోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌తో అసోసియేట్ అవుతూ నిర్మించిన ఈ మూవీకి రామ్ మిర్యాల సంగీతం అందించాడు. ఈ చిత్రంలో మురళీధర్ గౌడ్, ప్రణీత్ రెడ్డి ఇతర కీలక పాత్రల్లో నటించారు.క్లైమాక్స్ షాకింగ్‌గా ఉండటమే కాదు.. ప్రేక్షకులంతా స్టన్ అవడం గ్యారంటీ అని సిద్దు ముందుగా చెప్పినట్టుగానే ఆ మ్యాజిక్‌ను రిపీట్ చేసినట్టు ఇప్పటివరకు వచ్చిన టాక్ చెబుతోంది.




# నేనిప్పుడు కొత్త డైరెక్టర్లతో పనిచేయనంటోన్న విజయ్ దేవరకొండ..!

లైగర్ సినిమా భారీ డిజాస్టర్ తర్వాత విజయ్ దేవరకొండ రూట్ మార్చేశాడని తెలిసిందే. ప్రస్తుతం పరశురాం డైరెక్షన్‌లో పక్కా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఫ్యామిలీ స్టార్ బాలీవుడ్ ముద్దుగుమ్మ, మరాఠీ సోయగం మృణాళ్ ఠాకూర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ ఏప్రిల్ 5న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌తో బిజీగా ఉంది విజయ్ దేవరకొండ టీం. కాగా ప్రమోషనల్ ఈవెంట్స్‌లో భాగంగా ఇంటర్వ్యూలకు హాజరవుతున్నాడు. ఓ ఇంటర్వ్యూలోతమిళ సినీ పరిశ్రమ నుంచి కొత్త దర్శకుడికి అవకాశమిస్తారా..? అని యాంకర్ విజయ్‌ను అడిగాడు. దీనిపై విజయ్ స్పందిస్తూ.. లేదు.. ఇప్పుడు కొత్త దర్శకులతో పనిచేయను. కనీసం ఆ దర్శకుడు ఒక్క సినిమా అయినా చేసి ఉండాలి. సెట్స్‌లోకి నేరుగా వచ్చి అన్ని విషయాలను బ్యాలెన్స్ చేయడం చాలా పెద్ద ఛాలెంజ్. బడ్జెట్, స్టార్లను హ్యాండిల్ చేయడం చాలా ఒత్తిడితో కూడుకున్న పని. ఆ డైరెక్టర్ ఒక సినిమా చేస్తే, అది వారిని ట్రాక్‌లో పెట్టేందుకు సహాయపడుతుంది. ఇది ప్రాక్టీస్ మ్యాచ్, వామ్ అప్ వంటిది. నా దర్శకులు నన్ను పూర్తిగా ఎలివేట్ చేసేందుకు రెడీగా ఉండాలని కోరుకుంటా.కొత్త డైరెక్టర్లతో పనిచే యాలనుకోవడం లేదు. వారు ఒకవేళ ఒక సినిమా చేసినా.. వారి మ్యూజిక్ సెన్స్, ఎడిట్ సెన్స్, విజువల్ స్టోరీ టెల్లింగ్‌ను గమనిస్తా. వారి సినిమా సక్సెస్ ఫుల్ అవదు. ఒకవేళ దర్శకుడు ఓ సినిమా చేసినట్టైతే వారిని లైక్ చేస్తా. అప్పుడు నేను ఎవరితోనైనా పని చేయడానికి రెడీ అవుతా. ఇక అర్జున్ రెడ్డి యాక్టర్ చేసిన తాజా కామెంట్స్ పై నెటిజన్లు, అభిమానుల నుంచి మిక్స్ డ్ రెస్పాన్స్ వస్తోంది. విజయ్ దేవరకొండ అండ్ టీం ఫ్యామిలీ స్టార్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఏప్రిల్ 2న నిర్వహించనున్నారు.



హైదరాబాద్ మైసమ్మ గూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కాలేజ్‌లో ఏప్రిల్ 2న సాయంత్రం 5:30 గంటల నుంచి ఈవెంట్ షురూ కానుంది.ఇటీవలే ఫ్యామిలీ స్టార్ ట్రైలర్‌ను లాంఛ్ కూడా చేశారు. ట్రైలర్‌లో స్వామి నా జీవితంలో కొత్తగా బ్రేక్‌లు ఇవ్వకున్నా పర్వా లేదు..కానీ ఉన్నదాన్ని మాత్రం చెడగొట్టకు.. అంటూ సాగే విజయ్ దేవరకొండ స్టైల్ ఆఫ్ డైలాగ్స్.. ఫ్యామిలీ స్టార్ కుటుంబం చుట్టూ తిరిగే ఫన్ అండ్ సీరియస్ ఎలిమెంట్స్‌తో సినిమా వినో దాత్మకంగా సాగనున్నట్టు చెప్పకనే చెబుతోంది.

# సల్మాన్ ఖాన్ నయా ప్రాజెక్ట్..

## 12 ఏండ్ల క్రేజీ కాంబో రిపీట్.. ?

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న మోస్ట్ టాలెంటెడ్ డైరెక్టర్లలో టాప్‌లో ఉంటాడు ఏఆర్ మురుగదాస్ ఈ స్టార్ డైరెక్టర్ కాంపౌండ్ నుంచి సినిమా వస్తుందంటే అంచనాలు భారీగానే ఉంటాయి. ఈ స్టార్ డైరెక్టర్ బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్‌తో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ సినిమా పూర్తి చేసే కంటే ముందు మురుగదాస్ శివకార్తికేయన్‌తో చేస్తున్న ప్రాజెక్ట్ పూర్తి చేయాల్సి ఉంది. ఇంకా టైటిల్ ఫిక్స్ కానీ సల్లూభాయ్-మురుగదాస్ కాంబో సినిమాపై ఆసక్తికరవార్త నెట్టింట హల్ చల్ చేస్తోంది.ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ యాక్టర్ విద్యుత్ జమ్వాల్ విలన్‌గా కనిపించబోతున్నాడట. ఏఆర్ మురుగదాస్, విద్యుత్ జమ్వాల్ కాంబోలో వచ్చిన (2012) సూపర్ హిట్‌గా నిలిచింది. ఒకవేళ ఈ వార్త నిజమైతే మురుగదాస్-విద్యుత్‌జమ్వాల్ కాంబోలో 12 ఏండ్ల గ్యాప్ తర్వాత రాబోతున్న రెండో సినిమా కానుంది. మరి మురుగదాస్-విద్యుత్ జమ్వాల్ కలయికలో రాబోతున్న సినిమా గురించి మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.శాండల్‌వుడ్ రుక్మిణి వసంత్ ఈ చిత్రంలో ఫే మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. శ్రీలక్ష్మి మూవీస్ పై ఎన్వీ ప్రసాద్ నిర్మిస్తున్నారు.



Owner, Editor, Printed & Published : Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews@gmail.com, e-mail : gbuchireddy79@gmail.com